




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM


## ప్రాజెక్టులకు జోరుగా వరద!





SUNDAY 17 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 142 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 17 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 142 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ


CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# తెలంగాణకు భారీ వర్షసూచన

### వర్షలతో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
### ఆదిలాబాద్ జిల్లాలో దంచికొడుతున్న వానలు
### సింగూరు గేట్లు ఎత్తడంతో మూసుకున్న వనదుర్గామాత ఆలయం



**హైదరాబాద్,ఆగస్ట్16:** తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు భారత వాతావరణ విభాగం ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయి. వారం రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు.. వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఉద్యోగస్తులు వర్క్ ఫ్రం హోం చేస్తున్నారు. అవపరమైతే తప్ప జనాలను బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు.



### లాపతా ఓట్ అంటూ
# రాహుల్ పోస్ట్

### నిమిషం నిడివితో ఎక్స్‌లో వీడియో
### నేటినుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర
### సెప్టెంబర్ 1 వరకు బీహార్ అంతటా రాహుల్ పర్యటన



### భారీ వర్షాల నేపథ్యంలో
# అప్రమత్తం కండి

### వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉంది
### కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారం సేకరించాలి
### సహాయ బృందాలతో సమన్వయం చేసుకోవాలి
### అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశం



హైదరాబాద్,ఆగస్టు16: భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు- ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు- చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి

### ఉద్యమకారులనుకనే వాళ్లకు
# వేలకోట్లు ఎక్కడివి?

### అసలైన ఉద్యమకారులు తాము ఉద్యమకారులమని చెప్పుకోలే
### కొందరు గాలి ప్రణాళికలతో దేశాన్ని ఏలాలని చూశారు
### వ్యక్తిగత కక్షలకోసం రాజకీయాలు వాడుకునే స్థాయిలో లేను
### అందెశ్రీ హసిత భాష్పాలు పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్

**హైదరాబాద్,ఆగస్టు16:** తెలంగాణ ఉద్యమంలో ఆనాటి నుంచినేటి వరకు ...అసలైన ఉద్యమకారులు ఎవరు కూడా తాము ఉద్యమకారుణ్ణి అని చెప్పుకోలేదని, కొద్ది మంది ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకి టీవీలు, పేపర్లు, వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో తనకు అర్థం కావడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొందరు గాలికి అనుకూలంగా ప్రణాళికలు వేసుకుని, దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో తెలంగాణ పేరు, పేగు బంధాన్ని తెంచుకున్నారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి అన్నారు. తాను ఎవరిని కూడా శత్రువుగా చూడనని, తాను శత్రువుగా చూడాలంటే వాళ్లకు స్థాయి ఉండాలని అన్నారు.




### జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్
# జెండా ఎగరాలి

### సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం, తుమ్మల

**హైదరాబాద్,ఆగస్టు16:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, అందుకు తగిన విధంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అభ్యర్థి ముఖ్యం కాదని, అది పార్టీ చూసుకుంటుందని అన్నారు. మనమంతా ఐక్యంగా పోరాడి



# లాపతా ఓట్ అంటూ రాహుల్ పోస్ట్

న్యూఢిల్లీ/పాట్నా,ఆగస్ట్16: ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా, ప్రజల ఓటు– హక్కుపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆదివారం 'ఓటు– అధికార్ యాత్ర'ను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు. ఆయన శనివారం పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బీహార్‌లో ఓటు– అధికార్ యాత్రను ససారం నుంచి రాహుల్ గాంధీ ప్రారంభించనున్నారు. ఈ యాత్ర బహుశా సెప్టెంబర్ 1న ముగియనుంది. ఈ యాత్ర ముగిసేవరకు రాహుల్ రాష్ట్రంలోనే ఉండనున్నారు. ఈ యాత్ర కోసం ముందుగానే అనుమతులు తీసుకున్నాము. ఈ యాత్ర రాష్ట్రంలోని 25 జిల్లాలను కవర్ చేస్తుంది. ఆగస్టు 20, 25, 31 తేదీల్లో యాత్రకు విరామం. సెప్టెంబర్ 1 పాట్నాలో జరిగే ర్యాలీతో ఈ యాత్ర ముగుస్తుంది. ఈ యాత్రలో బీహార్ అసెంబ్లీ ప్రతిపక్షనేత తేజస్వియాదవ్ పాల్గొంటారు. ఆర్‌జెడితోపాటు– ఇండియా బ్లాక్‌లోని ఇతర పార్టీలైన వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొనున్నారని ఆయన అన్నారు.

బిహార్ ఓటర్ల జాబితాలో లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి వ్యతిరేకంగా 'లాపతా ఓటు–' అనే –టైటిల్‌తో వీడియోను ఎక్స్‌లో శనివారం విడుదల చేశారు. నిమిషం నిడివి ఉన్న ఆ వీడియోలో.. పోలీసు స్టేషన్‌లో ఓ వ్యక్తి తన ఓటు– చోరీ చేశారని, ఇంకా లక్షల ఓట్లు– చోరీ అయ్యాయని అధికారులకు ఫిర్యాదు చేస్తారు. పోలీసు సిబ్బంది చెక్ చేసి అందులో తమ ఓట్లు– కూడా గల్లంతుకావడంతో నిర్ఘాంతపోతారు. అలా ఆ వీడియా ముగుస్తుంది. దీనిని రాహుల్ తన అధికారిక ఎక్స్‌లో పోస్టు చేస్తూ.. ఓటర్లందరూ చైతన్యంతో ఓ ఉద్యమంలా ముందుకు సాగాలి. మీ ఓటు– చోరీ అయితే మీ ప్రాథమిక హక్కు చోరీ అయినట్లే అని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా మనమందరం ఉద్యమంగా పోరాడి మన హక్కులను కాపాడుకుందామన్నారు. ఓట్ల చోరీ అనేది 'దూ ఆర్ డై' సమస్యగా కాంగ్రెస్ పేర్కొంది. ఓట్లు– గల్లంతైన వారి కోసం ఓ వెబ్ పోర్టల్‌ను కూడా ప్రారంభించింది. అందులో పోల్ ప్యానెల్ నుంచి ఓట్ల గల్లంతుకు వ్యతిరేకంగా నమోదు చేసుకోవడానికి, అధికారుల నుంచి జవాబుదారీతనం కోరడానికి, డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్‌కు మద్దతు తెలియజేయడానికి ఆ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది.

# ఉద్యమకారులనుకనే వాళ్లకు వేలకోట్లు ఎక్కడివి?

2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవి అందెశ్రీ రచించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ అని అన్నారు. ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తిగా గూడ అంజన్న, దాశరథి, కాళోజీ, అందెశ్రీ, గద్దర్, గోరెటి వెంకన్న లాంటి కవులు నిలిచారని గుర్తు చేశారు. తనపై తనకు సంపూర్ణ నమ్మకం కలిగించి, కార్యోన్ముకిన్ని చేసి యుద్ధ రంగానికి సిద్ధం చేసిన వ్యక్తి శ్రీకృష్ణుడు అని అన్నారు. తాను కొంచెం ఓపెన్‌గా మాట్లాడు తానని, ఎక్కువ టైమ్ రాజకీయ కార్యక్రమాలకు ఇస్తానని, ఎందుకుంటే అక్కడ తాము మాట్లాడేదే ఫైనల్ ఉంటుందని అన్నారు. కానీ ఈ పుస్తకావిష్కరణలకు రావాలంటే పదంపదం ప్రిపేర్ అయ్యి రావాలని అన్నారు. కింది స్థాయి నుంచి ఈ స్థాయికి వచ్చానని, ఇంత గొప్ప అవకాశాన్ని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఇచ్చారని అన్నారు. ఇలాంటి గొప్ప అవకాశాన్ని, తనకు వాళ్ల మీద ప్రయోగిస్తే తనకంటే మూర్ఖుడు మరోకరు ఉండరని అన్నారు. తాను కర్మసిద్ధాంతాన్ని నమ్ముతానని, వాళ్ల పాపాన వాళ్లేపోతారని భావిస్తానన్నారు. తన గెలుపుతో గిట్టని వాళ్లకు దుఃఖం వచ్చిందని, తాను సంతకం పెడుతుంటే వాళ్లకు గుండెల్లో రాసినట్టు అయ్యిందని అన్నారు. అందాల పోటీల్లప్పుడు 109 దేశాల సుందరీమణులతో జయ జయహే తెలంగాణ పాటను పాడించామని, వాళ్లను తెలంగాణ తల్లి ముందు మొకరించామని అన్నారు. కట్టడాలు ఎవరైనా కట్టొచ్చని, అందమైన భవనాలు అభివృద్ధి కాదని, పేదలకు సొంత ఇళ్లు ఇచ్చి ఆత్మగౌరవం నిలబెడుతున్నామని అన్నారు. ఒకనాడు సీఎంను చూడాలంటే గొప్ప సన్నివేశం. కానీ ఇప్పుడు ఎప్పుడైనా, ఎవరైనా కలవచ్చని అన్నారు. తాను జడ్పీటీసీ కాగానే కౌన్సిల్ వచ్చిందని, తర్వాత ఎమ్మెల్సీ అయ్యానని, తెలంగాణకి రెండో సీఎం అయ్యానని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం అన్నారు. తనకు రాజకీయాల్లో శత్రువులెవరూ లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తాను శత్రువుగా చూడాలన్నా ఆ వ్యక్తికి అంతటి స్థాయి ఉండాలని చెప్పారు. వ్యక్తిగత పగకోసం తన పదవిని అడ్డం పెట్టుకుంటే తనకన్నా మూర్ఖుడు ఇంకొకరు ఉండరని చెప్పారు. శత్రువులకు తన గెలుపే అసలైన శిక్ష అని అన్నారు. తాను కర్మ సిద్దాంతాన్ని నమ్ముతానన్న సీఎం రేవంత్.. ఎవడి పాపాలకు వాడే బలైపోతారని చెప్పారు. .తనకు అన్ని చట్ట సభల్లో పనిచేసిన అనుభవం ఉందన్నారు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని.. సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరినప్పుడే అసలైన విజయం అని అన్నారు.

నిజమైన ఉద్యమకారులెవరూ ఉద్యమకారుడినని చెప్పుకోరని..సర్వం కోల్పోయినా లక్ష్యం వైపు వెళ్తారని చెప్పారు రేవంత్. ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకు అన్ని వేల కోట్లు– ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణతో పేగు బంధం,పేరు బంధం అన్ని తెంచుకున్నారని విమర్శించారు. దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో అన్నీ కోల్పోయారని అన్నారు.

# ప్రాజెక్టులకు జోరుగా వరద!

## గోదావరిలో కడెం ప్రాజెక్టుకు 2 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

## కృష్ణాలో సాగర్‌కు 1.99 లక్షల క్యూసెక్కుల ప్రవాహాలు

పరీవాహక ప్రాంతాల్లో వర్షాలతో గోదావరి, కృష్ణా ప్రాజెక్టులకు వరద పోటెత్తుతోంది. ఎగువ గోదావరి ప్రాజెక్టులు జలకళతో ఉట్టిపడుతున్నాయి. శనివారం సింగూరు ప్రాజెక్టుకు 31,421 క్యూసెక్కుల వరద రాగా.. 43 వేల క్యూసెక్కులకు దిగువకు వదిలిపెట్టారు. నిజాంసాగర్ ప్రాజెక్టుకు 37 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రికార్డయింది. మరో కీలక ప్రాజెక్టు శ్రీరాంసాగర్‌కు 1.04 లక్షల క్యూసెక్కుల వరద రాగా, 4,952 క్యూసెక్కులను విడిచిపెట్టారు. కడెం ప్రాజెక్టుకు 2 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. అంతేస్థాయిలో కిందకు విడిచిపెడుతున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 48,046 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. 12,986 క్యూసెక్కులను దిగువకు వదిలారు. అప్పర్ మానేరుకు 925 క్యూసెక్కులు, మిడ్ మానేరుకు 12 వేల క్యూసెక్కులు, లోయర్ మానేరుకు 682 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రికార్డయింది. ఇక లోయర్ గోదావరిలో ప్రాణహితపై ఉన్న మేడిగడ్డ బ్యారేజీకి 3.73 లక్షల క్యూసెక్కుల వరద రాగా.. వచ్చింది వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు.

సమ్మక్కసాగర్(తుపాకులగూడెం) బ్యారేజీకి 3.45 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. 3.84 లక్షల క్యూసెక్కులను వదిలిపెట్టారు. సీతమ్మసాగర్ (దుమ్ముగూడెం)కు 1.69 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. ఔట్‌ఫ్లో 1.69 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇక కృష్ణాబేసిన్‌లో ఎగువన ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టుకు 80 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. అంతేస్థాయిలో కిందికి వదిలారు. నారాయణపూర్‌కు 50 వేల క్యూసెక్కుల వరద రాగా.. 49,500 క్యూసెక్కులను వదిలారు. జూరాల ప్రాజెక్టుకు 1.10 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. 97 వేల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది. తుంగభద్ర జలాశయానికి 40 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. 55 వేల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 1.91 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. ఔట్‌ఫ్లో 2.01 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇక నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 1.99 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. 2.12 లక్షల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది. ప్రాజెక్టు 22 గేట్ల నుంచి నీటిని దిగువకు వదులుతుండటంతో చూసేందుకు పర్యాటకులు బారులు తీరుతున్నారు. ఇటు పులిచింతల ప్రాజెక్టుకు 1.90 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. 1.96 లక్షల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది.

# రక్తి కట్టని నేతల రాజకీయ డ్రామాలు !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడివడ్డాక లెక్కలు తీస్తే రెండు రాష్ట్రాల్లోనూ అప్పులు విపరీతంగా పెరిగాయి. ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటున్నారే తప్ప..సమస్య గురించి మాట్లాడడం లేదు. అప్పులు తీర్చే విధమేమిటో చెప్పడం లేదు వేలకోట్లు వడ్డీలకు చెల్లిస్తున్నారు తప్ప, దుబారా అరికట్టే ప్రయత్నం చేయడం లేదు. దుబారా నేతల జీతాలు, విమానాలు, హెలికాప్టరల్ ఖర్చు కింద ఉంది. అలాగే ఉచిత పథకాల కిందా పద్దు ఉంది. ఇవన్నీ అరికట్టకుండా ఐదేళ్లు పాలించినా అప్పులుపెరుగుతాయే తప్ప తగ్గవని గుర్తించాలి. ప్రజలు కూడా ఉచితాలకు అలవాటు పడితే మనమీదే భారం పడుతుందని గమనించాలి. ఇకపోతే ఎపిలో చంద్రబాబు అమరావతి, పి–4 అంటూ పరుగులు తీస్తున్నారు. అమరావతిలో ఉన్న భూమి చాలదన్నట్లు మరో 45 వేల ఎకరాలకు టెండర్ పెట్టారు. జగన్‌ను విమర్శిస్తూ...మరిన్ని అప్పులు చేసేస్తున్నారు. వడ్డీల భారం ప్రజలకు తప్పడం లేదు. గమ్మత్తు ఏంటంటే రెండు రాష్ట్రాల్లో కూడా ఇదే పద్ధతి కొనసాగుతోంది. అప్పులు తేవడం, వడ్డీలు కట్టడం ఇదే పాలనగా సాగుతోంది. సకాలంలో జీతాలు చెల్లించడం కూడా ఘనకార్యంగా చెప్పుకుంటున్నారు. మరోవైపు రాజకీయంగా ఎదురుదాడితో నిరంతరం విమర్శలకు పదను పెడుతున్నారు. ఎపిలో జగన్‌ను విమర్శించడంతోనే టిడిపి నేతల కాలం గడిచిపోతోంది. పెన్షన్లు పెంచాం, స్త్రీశక్తి పథకం అమలు చేశాం, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసాం అన్న నినాదం మార్మోగుతోంది. పులివెందుల విజయంతో బ్రహ్మాండం ద్దలు అయినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తమపై కేసులు పెడతామని బెదిరించారని సింగపూర్ ప్రభుత్వ నేతలు తన పర్యటన సందర్భంలో చెప్పినట్టు చంద్రబాబు నాయుడు మంత్రివర్గ సమావేశంలో వివరించారని సమాచారం. జగన్‌ను రాజకీయంగా అణగదొక్కితేనే టిడిపి నిలుస్తుంది. అందుకే పులివెందులలో నానా డ్రామాలు ఆడారు. జగన్ అధికారంలో ఉండగా అంతకుమించి అన్నట్లుగా వ్యవహరించారు. ఇప్పుడు టిడిపికి సమయం వచ్చింది. ఈ క్రమంలో సింగపూర్ పర్యటన తరవాత తాను వారిని బాబు దువ్వి, క్షమాపణలు కూడా చెప్పానన్న రీతిలో చంద్రబాబు వివరణ ఇచ్చుకున్నారు. వారు మళ్లీ అమరావతికి రావడానికి విముఖంగా వున్నారని, ఆఖరుకు పెట్టుబడిదారుల సమావేశానికి రావడానికి కూడా బలవంతంగా ఒప్పించానని కూడా చంద్రబాబు చెప్పుకొచ్చారు. అయితే జగన్‌పై తాము కేసులు పెడతామని చెప్పినట్టు– ఆయన సింగపూర్‌లో వుండగానే టిడిపి అధికారిక ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇంతకూ ఎవరి మీద ఎవరు కేసులు పెడతామన్నారనేది త్వరలో తేలనుంది. అయితే జగన్ వర్సెస్ కూటమి అన్నట్లుగా ఎపి రాజకీయాలు సాగుతున్నాయి. చెల్లి షర్మిల కూడా సమయం చిక్కినప్పుడల్లా అన్న జగన్‌పై చిర్రున లేస్తున్నారు. మొత్తంగా జగన్‌కుకాలం కలసి రావడం లేదు. ఇదిలావుంటే ఇక తెలంగాణలో బిసి రిజర్వేషన్ల రాజకీయం నడుస్తోంది. స్థానిక ఎన్నికలు ముగిసే వరకు ఇదే నడుస్తుంది. తెలంగాణ రాజకీయాల్లో ఒక విచిత్రం ఏమంటే కీలకమైన మూడు పార్టీలూ మిగిలిన రెండు పార్టీలూ కుమ్మక్కు అయ్యాయని పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. బిసి బిల్లు గట్టెక్కక పోవడానికి బిఆర్‌ఎస్, బిజెపిలు కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ కుమ్మక్కయ్యిందని బిజెపి ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్క య్యిందని బిఆర్‌ఎస్ ఆరోపిస్తోంది. మొత్తంగా తమాషా రాజకీయాలు నడిపిస్తున్నారు. బిజెపి, బిఆర్‌ఎస్ ఒకటేనని కాంగ్రెస్ అంటుంటే...కాంగ్రెస్ బిజెపితో కుమ్మక్కయిందని బిఆర్‌ఎస్ తిట్టిపోస్తుంటుంది. నేనేం తక్కువ అన్నట్టు కాంగ్రెస్, బిఆర్‌ఎస్ 'మ్యాచ్ ఫిక్సింగ్' అంటుంటుంది బిజెపి. మొత్తంగా రాజకీయంగా మైలేజీ కోసం మూడు రాజకీయ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. బిసి రిజర్వేషన్ లెక్కలు తేలేలా లేవు. స్థానిక ఎన్నికలకు కేవలం పార్టీపరంగా రిజర్వేషన్లను అమలు చేసుకోక తప్పదు. ఇదిలావుంటే పానకంలో పుడకలా తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేవంత్‌పై బాహాటంగా తిరుగుబాటు ప్రకటించారు. మునుగోడే ముఖ్యం అంటూనే తన మంత్రి పదవి కోరికనుపదేపదే వల్లె వేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని మాట తప్పారని ఆరోపిస్తున్నారు. వచ్చే పదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా వుంటానని రేవంత్ చెప్పడంలో రాజకీయంగా దాడి ప్రారంభంచారు. రాజగోపాల్ గతంలో బిజెపిలో చేరి, మునుగోడులో చతికిల పడి, మళ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్‌లో రాడానికి మంత్రి పదవిని డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. ఇప్పుడు మంత్రి పదవి లేకుంటే ఆయన రాజకీయ మనుగడ కష్టంగా మారనుందన్న రీతిలో మాట్లాడుతున్నారు. అయితే మంత్రి పదవి అన్నది రాహుల్ పెట్టే భిక్ష. ఆయన ఒకే చేస్తేనే ఇక్కడ పదవి వస్తుంది. ఇది జగమెరిగిన సత్యం. రాజగోపాల్ ఏదయినా రాహుల్‌తో తేల్చుకోవాలి. కాకా పట్టాల్సింది అక్కడే. ఇక తెలంగాణ రాజకీయాల్లో మరో తమాషా ఏమంటే బిజెపిలో కేంద్రమంత్రులు బండి సంజరు, కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌లు మూడు శిబిరాలైతే బిఆర్‌ఎస్‌లో కెసిఆర్ గాక కెటిఆర్, కవిత, హరీశ్‌ల మధ్య ప్రత్యక్ష పోటీనే నడుస్తున్నది. తమ పార్టీని బిజెపిలో కలిపేందుకు కొన్ని దయ్యాలు పని చేస్తున్నాయని కవిత అంటుంటే, ఆమె వెనక అదృశ్య శక్తులు చేరి ఇలా మాట్లాడిస్తున్నాయని విధేయ నేతల ఆరోపణ. కాంగ్రెస్‌లో సరే ఎలాగూ వేర్వేరు నేతలు పోటీ పడుతూనే వుంటారు. ఈ రాజకీయ మాయాజాలంలో ఎవరు ఏమిటో ప్రజలకు బాగా తెలుసు. వారు దగ్గరనుంచి అన్నీ గమనిస్తున్నారని ఆయా పార్టీల నేతలు గుర్తించాలి. తమ డ్రామాలను ప్రజలు గుర్తిస్తున్నాని కూడా గమనించాలి. ఇలాగే రాజకీయ డ్రామాలు ఆడితే ఏదో ఒకరోజు ఓప్పుడో ఒకప్పుడు వారు తమ అక్కసు వెళ్లగక్కగ తప్పదు.

# సరోగసీ పేరుతో శిశు విక్రయాలు

## పేద మహిళలకు డబ్బులు ఆశ చూపి పిల్లల సేకరణ

## డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో పోలీసులు వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్16: దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ– సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్లు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో నిందితురాలు డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో కీలక అంశాలు నమోదు చేశారు. నమ్రత నేరాన్ని అంగీకరించినట్లు– పోలీసులు పేర్కొన్నారు. నేరాంగీకార పత్రంలోని వివరాల ప్రకారం.. విజయవాడ, సికింద్రాబాద్, విశాఖలో ఫెర్టిలిటీ–సెంటర్లు నడిపారు. సరోగసి పేరుతో నమ్రత రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు వసూలు చేశారు. ఏజెంట్లను నియమించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు డబ్బులు ఆశచూపి శిశువు విక్రయానికి ఒప్పందం చేసుకున్నారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఆ పిల్లలను సరోగసి ద్వారా పుట్టిన వారిగా నమ్మించారు. పై విషయాలతో పాటు.. పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్లు– నమ్రత ఒప్పుకొన్నారు.

ఆ కన్ఫెషన్ రిపోర్టు ప్రకారం డాక్టర్ నమ్రత ఏం చెప్పిందంటే.. '1998లో మొదటిసారి విజయవాడలో ఫెర్టిలిటీ– సెంటర్‌ను స్థాపించారు. 2007లో సికింద్రాబాద్లో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించాను. ఆ తర్వాత వైజాగ్‌లోనూ మరో ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించాను. తన రెండవ కుమారుడు జయంతికృష్ణ న్యాయవాదిగా ఉంటూ సహకరించేవాడు. సరోగసి పేరుతో ఒక్కో జంట దగ్గర 20 నుండి 30 లక్షల వరకు

వసూలు చేశారు. ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేసేవారు. అబార్షన్ కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణీలను గుర్తించి వారికి డబ్బులు ఆశ చూపారు. ప్రసవం తర్వాత వారి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఎంతోమంది పిల్లలు లేని దంపతులకు సరోగసి ద్వారా పుట్టిన పిల్లలుగా నమ్మించారు. మొదట మహారాణిపేట పోలీస్ స్టేషన్లో నమ్రత మీద కేసు నమోదు అయింది. ఆ తరువాత వైజాగ్ టూ టౌన్ , గోపాలపురం పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు.. గుంటూరు కొత్తపేటలో మరో కేసు నమోదైంది. 2020లో మహారాణిపేటలో నమోదైన కేసులో రిమాండ్‌కు వెళ్లి వచ్చారు. పిల్లల్ని కొనుగోలు చేయడంలో సంజయ్‌తో పాటు సంతోషి కీలకంగా వ్యవహరించారు. సికింద్రాబాద్ సెంటర్లో సూపర్వైజర్ కం ఫార్మసిస్ట్‌గా కృష్ణ.. రిసెప్షనిస్ట్‌గా పద్మ.. –టెలికాలర్‌గా అర్చన, మేరీ, సోనా..నర్సుగా సురేఖ.. ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభాకర్ ఉన్నారు. వైజాగ్ సెంటర్లో మేనేజర్‌గా కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్‌గా రమ్య ఉన్నారు. విజయవాడలో డాక్టర్ మధులత, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ కరుణ కీలకంగా వ్యవహరించారు. అనస్తీషియా డాక్టర్‌గా గాంధీ హాస్పిటల్‌కి చెందిన సదానందం కీలకంగా ఉన్నారు. డబ్బు మొత్తాన్ని వివిధ బ్యాంకులకు బదిలీ చేసేవారు. సరోగసి కేస్ షీట్లు– మొత్తాన్ని ఎవరు ముట్టుకోకుండా భద్రంగా దాచేవారు. కన్సల్టెన్సీ రూమ్‌లో ప్రత్యేక బాక్సులో వీటిని భద్రపరిచారు. గోపాలపురంలో ఫిర్యాదు చేసిన రాజస్థాన్ దంపతుల కేస్‌లో సరోగసి ద్వారా బిడ్డను ఇస్తానని హామీఇ÷–చారు. అక్కడే తేడా కొట్టడంతో డొంకంతా కదిలింది.

భారీ వర్షాల నేపథ్యంలో

# అప్రమత్తం కండి

అంటు–వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటు–లో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం,పశునష్టం చోటుచేసు కోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్

# జెండా ఎగరాలి

కాంగ్రెస్ సత్తా చాటాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతలతో మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఎర్రగడ్డ డివిజన్‌లో నేతలంతా ఐక్యంగా పని చేయాలని, అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్ బూత్ కో–ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు– చేసుకోవాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బూత్‌ల వారీగా డివిజన్‌లో ఉన్న 46 బూత్‌ల పరిధిలో సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే అది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అవుతుందన్నారు. తామంతా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని మంత్రులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత అజారుద్దీన్ సహా స్థానిక నేతలు పాల్గొన్నారు.

# తెలంగాణకు భారీ వర్షసూచన

జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మరో పదకొండు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసి.. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో 3రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో కుండపోతగా వర్షం కురుస్తున్నది. జిల్లాలోని పలు జిల్లాల్లో శనివారం తెల్లవారుజాము నుంచి ఎడతెరపిలేకుండా వాన పడుతున్నది. దీంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. సిరికొండ మండలం లో చికమాగన్ వాగు ఉప్పొంగింది. దీంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. నార్నూర్, గాదిగూడ మండలాల్లో లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలలో వర్షపునీరు చేరి జలమయమయ్యాయి. గాదిగూడ మండలంలోని ఖడ్కి, లోకారికే, అర్జుని, దాబా, మేడిగూడ, చిత్తగూడ, నార్నూర్‌లోని బాబేఝురి ప్రధాన రహదారులపై లో లేవల్ కల్వర్టులపై వరద నీరు ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి ఉమ్మడి మండలంలోని జనం ఇండ్లకే పరిమితమయ్యారు. అత్యవసర సమయంలోనే బయటికి రావాలని, సమస్యలుంటే నేరుగా సంబంధిత శాఖ లేదా డయల్ 100కి సమాచారం అందించాలని నార్నూర్ సీఐ పేందూర్ ప్రభాకర్ తెలిపారు. ఉట్నూరు మండలం దంతనపల్లి వద్ద రోడ్డుపై చెట్లు– కూలిపడిపోయింది. దీంతో ఉట్నూరు నుంచి జన్నారం వైపు రాకపోకలు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా మెదక్ జిల్లాలో సింగూరు ప్రాజెక్ట్ కు భారీగా వరద చేరడంతో

గేట్లు– ఎత్తారు. వరద తాకిడితో ఏడుపాయల వనదుర్గా అమ్మవారి దేవాలయాన్ని మూసేశారు. మెదక్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా మాత ఆలయాన్ని పూజారులు, అధికారులు మూసివేశారు. సింగూరు ప్రాజెక్టు గేట్లు– ఎత్తడంతో అమ్మవారి ఆలయం వద్ద మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ఉధృతి తగ్గిన తర్వాత ఆలయాన్ని తెరుస్తామని అధికారులు తెలిపారు. అప్పటి వరకూ రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు కొనసాగుతాయని వెల్లడించారు. ఏటా భారీ వరద పో–టె–త్తడంతో అమ్మవారి ఆలయాన్ని ఇలా మూసివేస్తారు.

# భారీ వర్షాలతో దెబ్బతిన్న గ్రామీణ రహదారులు

## రూ.147.70 కోట్ల మేర నష్టం

## మంత్రి సీతక్కకు అధికారుల నివేదిక

హైదరాబాద్, ఆగస్టు 16: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంచాయతీ రాజ్‌శాఖ పరిధిలోని గ్రామీణ రహదారులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మొత్తం 84.97 కి.మీ మేర రోడ్లు దెబ్బతిన్నాయని, నష్టం విలువ రూ.147.70 కోట్లుగా ఉందని అధికారులు మంత్రి సీతక్కకు నివేదిక సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 48 ప్రాంతాల్లో ఉపరితల రోడ్లు దెబ్బతిన్నాయని, వీటి తాత్కాలిక మరమ్మతులకు రూ.3.32 కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.42.63 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేశారు. ఇక 77 ప్రాంతాల్లో కల్వర్టులు, లోకాజ్‌వేలు, క్రాస్ డ్రెయిన్ల నిర్మాణాలకు నష్టం వాటిల్లిందని, వీటి పునరుద్ధరణకు తాత్కాలికంగా రూ.1.55కోట్లు, శాశ్వత పనుల కోసం రూ.67.60 కోట్లు ఖర్చవుతుందని ఇంజనీర్లు అంచనా వేశారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రాంతాల్లో రోడ్లకు గండ్లు పడ్డాయని, వాటి తాత్కాలిక పునరుద్ధరణకు రూ.1.06 కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.5.45 కోట్లు ఖర్చవుతాయని నివేదికలో పేర్కొన్నారు.

ఇలా రాష్ట్రవ్యాప్తంగా 124 ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నాయని అధికారులు మంత్రికి తెలిపారు. తాత్కాలిక మరమ్మతుల కోసం రూ.6.02 కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.141.68 కోట్లు అవసరం అవుతాయని లెక్కించారు. కాగా, భారీ వర్షాల దృష్ట్యా ప్రజల అవసరాలను గమనించి ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ముఖ్యంగా తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎమర్జెన్సీ పరిస్థితులపై తక్షణ స్పందన అవసరమని, ఏ సమస్య ఎదురైనా వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని సూచించారు. ఇందుకోసం కలెక్టర్ల వద్ద ప్రత్యేక నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు మంత్రి సీతక్క తెలిపారు.



# వీళ్లు పెద్ద ముదురు దొంగలు సుమా..

## ఖజానా జ్యువెలర్స్ దొంగల ముఠా అరెస్ట్

**శేరిలింగంపల్లి ఆగస్టు 16 అక్షరం ప్రతినిధి**

చందనగర్‌లోని ఖజానా జ్యువెలర్స్ లో ఆగస్టు 12 న ముసుగులు ధరించి ఆరుగురు గుర్తు తెలియని నేరస్థులు చందనగర్‌లోని ఖజానా జ్యువెలర్స్ లోకి ప్రవేశించారు. వారు డిప్యూటీ మేనేజర్, సతీష్ కుమార్ కాల్పులు జరిపారు, అతని ఎడమ మోకాలికి గాయమైంది బంగారు పూతతో కూడిన వెండితో సహా 10 కిలోల వెండి దోచుకున్నారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. %జతీ.చీశీ%.890/2025 చందనగర్ %ూా ఖ/ూ 11 (2), 115 (2), 127 (2), 324 (3), 310 (2), 351 (3) దీచీూ =/ఔ ాజుజ.25 (1-దీ%), 27 (1) ఆయుధ చట్టం వద్ద నమోదు చేయబడింది.

సైబరాబాద్ పోలీసులు ఖాజానా జ్యువెలర్స్, చందానగర్ వద్ద నేరానికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు 900 గ్రాముల వెండి ఇంటర్ స్టేట్ దొంగల నుండి రికవరీ చేశారు. అరెస్టు చేసిన నిందితుల వివరాలు: 1. ఆషిష్ కుమార్ సింగ్, వయసు: 22 సంవత్సరాలు, ఎన్/ఓ.సరాన్ జిల్లా, బీహార్ స్టేట్. 2. దీపక్ కుమార్ సాహ్, వయసు: 22 సంవత్సరాలు, ఎన్/ఓ.సరాన్ జిల్లా, బీహార్ స్టేట్. ఇందులో ముగ్గురు నేరస్తులు ఉన్నారు.

ఈ దొంగల ముఠా బీహార్ నుండి వచ్చి హైదరాబాదులో ఉన్న ప్రధాన బంగారు షోరూమ్లను టార్గెట్ గా పెట్టుకొని ఈ దొంగతనానికి పాల్పడ్డారు, హైదరాబాద్‌లో బంగారు వజ్రాల ఆభరణాల దుకాణాలను తుపాకీలను ఉపయోగించి దోచుకోవాలని ప్రణాళిక వేశారు. హైదరాబాద్‌లోని వెల్డింగ్ కార్మికుడైన వారి సహచరుడు దీపక్ కుమార్ సాహ్ సహాయంతో, వారు 31.07.2025 న జీడిమెట్లలోని ఆస్బెస్టాస్ కాలనీలో వసతి గృహాలను అద్దెకు తీసుకున్నారు, రెండు సెకండ్ హ్యాండ్ బైక్‌లను సేకరించారు, చివరకు వారు చందానగర్ ఖాజానా జ్యువెలర్స్ వద్ద దోపిడీని అమలు చేశారు. తరువాత, నిందితుడు ఆషిష్ కుమార్ సింగ్‌ను మహారాష్ట్రలో పట్టుకున్నారు, అతని సమాచారం ఆధారంగా, బస, వాహనాలు, లక్ష్యాలను గుర్తించడంలో సహాయపడిన దీపక్ కుమార్ సాహ్ కూడా అరెస్టు చేశారు. ఆభరణాల దుకాణాల నిర్వహణ కార్యాచరణ సమయంలో తగిన భద్రతా యంత్రాంగాన్ని కలిగి ఉండాలని వారి స్థాపనలో అలారం ప్యానెల్ కలిగి ఉండాలని అలాంటి సంఘటనలను అడ్డుకోవటానికి సమీప పోలీసు స్టేషన్లు అలర్టుగా ఉండాలని సూచించారు. పై అరెస్టులు ఎస్ఓటి, సిసిఎస్ఎల్ జాయింట్ ఆపరేషన్ చేసి వీరిని పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించారు.






# వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు, ఇండ్లు ఇప్పిస్తా.

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**-ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని జిల్లా కలెక్టర్ కు ఫోన్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 16 అక్షరం న్యూస్**

శాసనసభ్యునిగా తన గెలుపును 90 శాతం మంది జర్నలిస్టులు కోరుకున్నారని, ఎన్నో ఏళ్లుగా ఇంటి స్థలాలు, ఇండ్ల కోసం పోరాడుతున్న జర్నలిస్టుల సమస్యను పరిష్కరిస్తానని పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. శనివారం పెద్దపల్లిలోని క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీడబ్ల్యూజేఎఫ్, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎమ్మెల్యేను కలిసి పెద్దపల్లి పట్టణం, మండల పరిధిలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల జాబితాతో కూడుకున్న వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ప్రతినిధులు గత తొమ్మిదేళ్లుగా తాము ఇళ్ల స్థలాలు, ఇండ్ల కోసం పోరాటం చేస్తున్నామని, కానీ గత ప్రభుత్వం తమ సమస్యలను తీర్చలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తమకు ఆశలు కలిగాయని, ఈ విషయమై ఎమ్మెల్యే విజయరమణ రావుతో పాటు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వినతి పత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. ఈ విషయమై సానుకూలంగా ఎమ్మెల్యే సూచనల మేరకు వర్కింగ్ జర్నలిస్టుల జాబితాను రూపొందించామని జర్నలిస్టులు వివరించారు. అలాగే ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కలెక్టరేట్ కు సమీపంలో గల సర్వే నంబర్ 129లో 5 గుంటల ప్రభుత్వ భూమిని ఇప్పించాలని కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల కోరుతున్న కోరికలు న్యాయమైనవని, గత ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వ స్థలాలను గుర్తించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని, సొంత ఇంటి స్థలం ఉన్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ వెంటనే జిల్లా కలెక్టర్



కోయ శ్రీహర్షకు ఫోన్ చేసి జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు గాను పెద్దపల్లి పట్టణం, శివారులో ప్రభుత్వ భూములను త్వరగా గుర్తించాలని చెప్పారు. అలాగే ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టులకు 50 శాతం రాయితీ ఇప్పించే విధంగా జర్నలిస్టులు ఇచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే విజయరమణా రావుకు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, నారాయణదాసు అశోక్, చింతకింది చంద్రమౌళి, పోగుల విజయ్ కుమార్, ఎండి గౌస్ పాషా, బాలసాని రాజయ్య, బాలసాని వెంకటేశం గౌడ్, కొండ లింగమూర్తి యాదవ్, వీరమల్ల విద్యాసాగర్, ఆకుల రమేష్, తిరుమల సురేష్, జర్నలిస్టులు జంగా సంపత్, కుమ్మరి ముఖేష్, చేగొండ రవికుమార్, కన్నూరి ఆంజనేయులు, ఎండి ఇబ్రహీం, కొత్తకొండ సతీష్, రావుల చంద్రమౌళి, బొల్లి సత్యనారాయణ, అడిచెర్ల రమేష్, మాజిద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు.

**శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి**

**యాదవ సంఘం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు**

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 16/అక్షరం న్యూస్ :**

-శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు అన్నారు.సంఘం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం కేసముద్రం స్టేషన్ లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా,కన్నుల పండుగగా నిర్వహించారు. తొలుత యాదవ కులస్తులు కుటుంబ సమేతంగా స్థానిక శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి చేరుకొని శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామివారికి పండ్లు,అటుకులు,బెల్లం కలిపిన వెన్న,పెరుగు,మీగడ నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై శ్రీకృష్ణ భగవానుడిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించగా మహిళలు నీరాజనం, మంగళహారతులతో స్వాగతం పలికారు.దీంతోపాటు సాయంత్రం కూడలిలో అశేషంగా హాజరైన ప్రజల మధ్య ఉట్లు కొట్టుట,జారుడు స్తంభం కార్యక్రమాలు నిర్వహించగా చూపరులను అలరించాయి.ఈ సందర్భంగా యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. శ్రీకృష్ణుడు ఒక గొప్ప అవతార పురుషుడు అని,భగవద్గీత ద్వారా జీవితానికి సంబంధించిన అనేక విషయాలు నేర్పి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికి దారి చూపారని అన్నారు.ఈ కార్యక్రమం లో సారగొల్ల సంగె రాజ్ కుమార్,అల్లం నాగేశ్వర్ రావు,యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి నాగనబోయిన వెంకటేశ్వర్లు,నర్సింగం వెంకటేశ్వర్లు,అల్లం శ్రీకాంత్, అల్లం నిరంజన్, అల్లం చంద్రకాంత్,తోడేటి వెంకన్న, నాగనబోయిన కొమురయ్య,శ్రీనివాస్,అల్లం గణేష్, ఐరోండ్ల మధు,గణేష్, అరుణ్ కుమార్,ఒడియాల హరి,బండి సంతోష్,తోడేటి నరేష్,వెలుగు కార్తీక్ నర్సింగం విష్ణువర్ధన్,బోడ నిఖిల్,నూకల వినయ్,హరి,కన్నెబోయిన వెంకన్న,శివకుమార్,ప్రణయ్ కుమార్,దూదిమెట్ల రోహిత్, నాలి లింగన్న,సిద్దు,ధనుష్, కొమ్ము రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి పెళ్లికూతురు వివాహానికి చేయూత...

**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 16 (అక్షరం న్యూస్)**

చేయి చేయి కలుపుదాం..నిరుపేద అమ్మాయి పెళ్లికి సాయం అందిద్దాం అంటూ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాగుల పర్శరాములు గౌడ్, కర్నెబత్తుల మనోహర్ నూతన పెళ్లి కూతురు రూ.40,016 ఆర్థిక సహాయం అందించి గ్రామంలో స్ఫూర్తిగా నిలిచారు.తిమ్మాపూర్ మండల మల్లాపూర్ లో నిరుపేద కుటుంబానికి చెందిన రాగుల రాద - రాజు కూతురు అఖిల వివాహానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాగుల పర్శరాములు గౌడ్, కర్నెబత్తుల మనోహర్ లు స్పందించి వాళ్ళతో పాటుగా మరికొందరు దాతల సహకారంతో 40,016 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి శనివారం అందజేశారు.ఇంత పెద్ద మొత్తంలో సహాయం చేసి వారి కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి సహాయం పొందిన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కర్ణబత్తుల మనోహర్, రాగుల నర్మద, మునీందర్, వెంకటేష్, నవధీప్ తదితరులు పాల్గొన్నారు.



## నిడిగొండలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 16:**

మండలంలోనినిడిగొండలో శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు రాజేష్ భార్గవాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక చిన్నారులు శ్రీకృష్ణుని, గోపికమ్మ వేషధారణలో భక్తులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు శ్రీకృష్ణాష్టమి విశిష్టతను భక్తులకు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులచే ఉట్లు కొట్టించారు. అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపేందర్ రెడ్డి, కల్పన, మల్లయ్య, రాములు, నర్సిరెడ్డి, ప్రేమలత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## కోమాళ్లలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 16:**

మండలంలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి కృష్ణాష్టమి సం దర్భంగా భక్తులు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని కోమల్లలో నిర్వహించిన ఊట్లు కొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సహంగా పాల్గొనగా, గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో పూజారి అనిల్ తాటికొండ అజయ్ యాదవ్, సుల్తాన్ రాజశేటర్ బండి శ్రీనివాస్, వేల్పుల అబిల్, బండి సన్నీ, పిట్టల విష్ణు, పార్ధు, విక్రమ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## త్రివర్ణపతాకాన్ని అవమానించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు16 అక్షరం న్యూస్**

త్రివర్ణపతాకాన్ని అవమానించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు శనివారం పెద్దపల్లి పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అద్యక్షుడు వేల్పుల రమేష్ మాట్లాడుతూ, స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దపల్లిలోని చింతలవాడలో బీడీ కాంట్రాక్టరు మొహమ్మద్ అంజద్ కుమారుడు మొహమ్మద్ నయ్యూర్ చెప్పులు వేసుకుని జాతీయజెండాను ఎగురవేయడం జరిగిందని తెలిపారు. ఆ వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేయడముతో విషయం వెలుగులోకి వచ్చిందని రమేష్ తెలిపారు. జాతీయజెండాను అవమానిచే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వక ఫిర్యాదు చేయడం జరిగిందని రమేష్ వివరించారు. ఫిర్యాదు చేసిన వారిలో బిజెపి నాయకులు కావేటి రాజగోపాల్, పోల్సాని సంపత్ రావు, గుడ్ల సతీష్ తదితరులు ఉన్నారు

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /అశ్వరావుపేట/ 16 ఆగస్టు/ అక్షరం న్యూస్ :**

అశ్వారావుపేట నియోజకవర్గం, ఎర్రగుంట మండలం,జానకిపురం శ్రీకృష్ణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకోదండ రామాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నాగాసీతారాములును, వల్లపు.యాకయ్య ను శాలువాతో సన్మానించి సత్కరించారు. కృష్ణాష్టమి సందర్భముగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన సెక్రెటరీ వల్లపు.యాకయ్య యాదవ్,జిల్లా సెక్రటరీ కుక్కల.సాంబయ్య యాదవ్, పాల్వంచ టౌన్ సెక్రెటరీ మారుతి శ్రీనివాస్ యాదవ్,యాదవసంఘ నాయకులు అమడగానీ.జయ ప్రకాష్,బొబ్బల.వెంకట్ యాదవ్ జల్లారపు.సాయిచందు, చంటి,మరియు కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను, స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యేని కలిసిన గబ్బెట గ్రామస్థులు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 16:**

హనుమకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో మండలంలోని గబ్బెట గ్రామస్థులు ఎమ్మెల్యేను శనివారం కలిశారు. గ్రామంలోని పోచమ్మ గుడి వరకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని, చెర వులోకి వచ్చే కాలువకు మరమ్మతులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని, అదనంగా మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని గ్రామస్తులు తెలిపారు, అదేవిధంగా దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలోని సమస్యలను వివరించారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జట్టబోయిన రాజు. మాజీ ఎంపీటీసీ కల్లెడ పర్వతాలు, గూడెల్లి చంద్రమౌళి. వడ్లకొండ శివప్రసాద్, పూజారి మధుసూదన్, పరుశరాములు. నర్సింలరవి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మున్నేరు వరద నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

అనుదీప్ దురిశెట్టి
ఎగువ నుండి వచ్చే వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలి
ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు
అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్
ఖమ్మం నగరం, పెద్దతండా మున్నేరు పరివాహక ప్రాంతాలను పర్యటించి ఎగువ నుంచి ప్రవహించే వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్









**ఖమ్మం, ఆగష్టు 16 (అక్షరం న్యూస్)**

ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. మున్నేరు నది పరివాహక ప్రాంతాల ముందస్తు జాగ్రత్తల కోసం శనివారం ఖమ్మం నగరంలోని కాల్వొఒడ్డు, మున్నేరు ఘూట్, గణేష్ నిమర్జన ఘూట్, మంచికంటినగర్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో మున్సిపల్ కమీషన్ అభిషేక్ ఆగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డ, మంచికంటి నగర్ ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 15 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని సూచించారు. వరద ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట విద్యుల్పురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సైదులు, రూరల్ తహశీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు, పాలేరు రిజర్వాయర్ ప్రాంతాలను సందర్శించిన లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ





**ఖమ్మం, ఆగష్టు 16 (అక్షరం న్యూస్)**

ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా ఖమ్మం మున్నేరులో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట మున్నేరు, పాలేరు రిజర్వాయర్ ప్రాంతాలను అడిషనల్ డీసీపీ లా %డ% ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించి, పోలీస్ అధికారులను, స్థానిక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీట మునిగిన రోడ్లు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపల వేటకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దనిసూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 సమాచారం అందించాలని సూచించారు. వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టాలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారిన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన కమిషనర్

**ఖమ్మం, ఆగష్టు 16 (అక్షరం న్యూస్)**

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని మున్నేరు వాగు వరద ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ కంట్రోల్ రూమ్‌ను 24 గంటలు ప్రజల సేవలో ఉంచి, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేయబడ్డాయి. పౌరులు అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, అధికారులు ఫీల్డ్‌లోనే ఉండి, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, ఆహారం వంటి అవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఖమ్మం ప్రజల భద్రతే మా ప్రధాన లక్ష్యం అని, ప్రతి ఒక్కరి సహకారంతో ఈ పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొంటామని కమిషనర్ పేర్కొన్నారు.





## బహుజనుల పక్షాన నిలబడి వారి న్యాయమైన హక్కుల సాధనకు..పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్..!



– రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం, ఆగష్టు 16 (అక్షరం న్యూస్)**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తాడిత, పీడిత బహుజనుల పక్షాన నిలబడి వారి న్యాయమైన హక్కుల సాధనకు పోరాడిన యోధుడు అని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు. మన తెలంగాణ గడ్డ ఖిలాషాపురంలో జన్మించిన పాపన్న గౌడ్ పెత్తందార్ల దౌర్జన్యాల, అణచివేతలకు వ్యతిరేకంగా సమానత్వం, సమసత్వం కోసం పోరాడిన వీరుడు అని ఎంపీ రవిచంద్ర చెప్పారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కురవి గేట్ వద్ద నెలకొల్పిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఎంపీ రవిచంద్ర లోక్‌సభ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు భూక్య మురళీనాయక్, డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్, మాజీ ఎంపీ మాలోతు కవిత తదితర ప్రముఖులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పుట్టిన గడ్డ, బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన సామాజిక విప్లవకారుడు పాపన్న గౌడ్ స్ఫూర్తితో రాజ్యాధికారమే లక్ష్యంగా, ధ్యేయంగా ముందుకు సాగుదామన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు ఇష్టారీతిలో నోటికొచ్చిన హామీలిచ్చి, మాయమాటలు చెప్పి బహుజనుల ఓట్లు- వేయించుకున్నారన్నారు. వృద్ధాప్య పింఛన్లను 2,000 నుంచి 4,000 రూపాయలకు, వైన్స్, బార్లలో గౌడన్నలకు ఉన్న 15శాతం రిజర్వేషన్లను 25శాతం పెంచుతామని కాంగ్రెస్ నాయకులు హామీనివ్వడాన్ని గుర్తు చేశారు. ఈవిధంగా చెప్పుకుంటూపోతే కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో అలవికాని వాగ్దానాలెన్నో చేసిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. బీసీలు, మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందిగా కోరుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014లోనే తీర్మానించి కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు ప్రస్తావించారు. తమ బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా బడుగు జీవులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పక్షపాత పార్టీ అన్నారు. తమిళనాడులో మాదిరిగా బీసీ రిజర్వేషన్లను పెంచుతూ పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగం 9వ షెడ్యూల్ లో పొందుపర్చిన తర్వాతే అవి అమలవుతాయని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఈ వాస్తవం తెలిసి కూడా కాంగ్రెస్ నాయకులు బీసీల ఓట్ల కోసం కామారెడ్డి డిక్లరేషన్ పేరిట ఆర్భాటంగా హామీనిచ్చి, ఇప్పుడు మోసపు మాటలు చెబుతున్నారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు. సర్వాయి పాపన్న వారసత్వం పుణికిపుచ్చుకున్న గౌడన్నలు ఇతర బీసీ కులాలు, ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలను కలుపుకుని రాజ్యాధికారం దిశగా అడుగులు వేసేందుకు ఇదే సరైన సమయమన్నారు. పాపన్న గౌడ్ పోరాట పటిమ, అదొక్కటే ముగింపు అని తన ఆత్మకథలో బహుజనులకు దిశానిర్దేశం చేసిన పుంజాల శివశంకర్ లను స్ఫూర్తిగా తీసుకుని మనమందరం రాజ్యాధికారమే శ్వాసగా, లక్ష్యంగా, ధ్యేయంగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు బహుజనులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ- అధ్యక్షులు జెరిపోతుల వెంకన్న, ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న, కోశాధికారి బిక్కి వెంకటేశ్వర్లు తదితర ప్రముఖులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను ప్రదానం చేశారు. వేలాది మంది పాల్గొన్న ఈ కార్యక్రమానికి విజయసారధి, ఎం.వీ.రమణ, ఆకుల గాంధీ, శీలంశెట్టి వీరభద్రం, ఆకుతోట ఆదినారాయణ, పల్లె లక్ష్మణ్ రావు గౌడ్, జెన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, బొమ్మగాని ప్రభాకర్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

– రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం, ఆగష్టు 16 (అక్షరం న్యూస్)**



మున్నేటికి ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పొంచి ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 14.75 అడుగుల మేర ప్రవహిస్తోందని, అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వెంటనేపునరావాస కేంద్రాలు ఏర్పాటు- చేయాలన్నారు. ముందుగా ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ఉన్న 12 డివిజన్లలో ప్రజలకు అవసరమైన అత్యవసర తక్షణ సహాయం అందించాలని తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

## సింగరేణి కార్పొరేట్ కార్యాలయంలో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం

**ఖమ్మం, ఆగష్టు 16 (అక్షరం న్యూస్)**

సింగరేణి ప్రధాన కార్యాలయంలోని జీఎం(పర్సనల్) ఐఆర్, పిఎం ఛాంబర్ లో ఈ శనివారం సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియా పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సమస్యల గురించి జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్, పిఎం కవితా నాయుడు అధ్యక్షతన గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటీయూసీ) నాయకులతో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈ క్రింది అంశాలపై చర్చించారు.
1. మెయిన్ హాస్పిటల్ లో కొత్త 2డి ఎకో యంత్రం, స్పిగ్మోమానోమీటర్ యంత్రాలను ఏర్పాటు చేయాలి.
2. మెయిన్ వర్క్‌షాప్, సెంట్రల్ వర్క్‌షాప్‌లో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, వెల్డర్లు, ఖర్మలు, టెండల్స్ ఖాళీలను భర్తీ చేయాలి మరియు ఉద్యోగులకి డ్యూటీ డ్రెస్‌లను అందించాలి.
3. ఎక్స్ పోల రేషన్ విభాగ సిబ్బందికి కొత్త డ్రిల్ బిట్లు, డ్రిల్ రాడ్లు, రెయిన్ కోట్ లను అందించాలి.
4. కార్పొరేట్ ఏరియాలోని ఎంసి టైప్ క్వార్టర్లకు పెయింట్లు వేసినట్లు ఎండి టైప్ క్వార్టర్లకు కూడా బయట పెయింట్ మరియు లోపల వైపు డిస్టెంపర్ పెయింట్స్ వేయాలి.
5. బర్లిపిట్ మరియు హేమచంద్రపురం పంప్ హౌస్‌ల దగ్గర పంప్ ఆపరేటర్లకు మరుగుదొడ్లు మరియు విశ్రాంతి గదుల నిర్మాణం చేయాలి.
6. కార్పొరేట్ ఏరియాలోని కంపెనీ క్వార్టర్ల పక్కన ఉన్న చెట్ల పొదలను శుభ్రం చేయాలి.
7. హెడ్ ఆఫీస్ క్యాంటీన్‌లో భోజన సదుపాయం ఏర్పాటు చేయాలి.
8. 2023–24 మరియు 2024–25 సంవత్సరాలకు సంబంధించి క్రీడాకారులకు క్రీడా సామగ్రిని అందించాలి.
9. ప్రకాశం స్టేడియం వద్ద వాకింగ్ ట్రాక్ వెంబడి చెట్ల పొదలను శుభ్రం చేయాలి. ప్రకాశం స్టేడియం లో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలి.
10. బాబు క్యాంప్, బర్మా క్యాంప్, హాస్పిటల్ ఏరియాలో దెబ్బతిన్న రోడ్లు, డ్రెయిన్ల స్థానంలో కొత్త రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేయాలి.

పైన పేర్కొన్న పది అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించి సంస్థ పరిధిలో ఉన్న మేరకు వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని జనరల్ మేనేజర్ (పర్సనల్) ఐఆర్, పిఎం కవితా నాయుడు తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్, పిఎం కవితా నాయుడు, గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) %–%సెంట్రల్ సెక్రెటరీ వంగా వెంకట్, బ్రాంచ్ సెక్రెటరీ ఎస్.వి.రమణ మూర్తి, ఏసిఎంఓ ఎం.ఉష, ఏజిఎం(ఐఈ) సిహెచ్.వెంకయ్య, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావు, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ బి. రాజ గోపాల్, డిజిఎం(సివిల్) జి.సూర్యనారాయణ, డిజిఎం(ఎక్స్ పోల రేషన్) ఎం.చంద్రమౌళి, ఈఈ(సివిల్) క్రాంతి, ఏఐటీయూసీ కార్పొరేట్ ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ రాము, ఇతర సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ అధికారి పి నరహరిని కలిసిన హెచ్ఎంఎస్ నేత ఉపేందర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రముఖ సామాజికవేత్త ఐఏఎస్ అధికారిపి నరహరిని తూముకుంట లోని తన నివాసం లో ఎస్ఎంఎస్ రాష్ట్ర నాయకులు సిహెచ్ ఉపేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సామాజిక అంశాలు చర్చించారు. ఐఏఎస్ అధికారి పి నరహరి రాసిన బిసి పోరు అనే పుస్తకాన్ని రామగుండంలో ఆవిష్కరించడానికి అనుమతి కోరారు. బీసీలకు ఒక గైడ్ లా ఉండే పుస్తకాన్ని రామగుండంలో ఆవిష్కరిస్తే బీసీ ఉద్యమం మరింత బలోపేతం అవుతుందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నరహరిని కలిసిన వారిలో ఉపేందర్ తో పాటు రాజేంద్ర కుమార్ కొంకటి లక్ష్మణ్ నరహరి రావు ఉన్నారు.

# పెద్దంపేట గ్రామంలో లబ్ధిదారులకు చెక్కులు, రేషన్ కార్డుల పంపిణీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ శనివారం పెద్దంపేట గ్రామంలో లబ్ధిదారులకు చెక్కులు, తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుపేదలకు పెద్ద దిక్కుగా నిలుస్తోందని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో 32 మందికి తెల్ల రేషన్ కార్డులు, ఐదుగురికి కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఇటీవల ముర్మూర్ ఎత్తిపోతల పథకం ప్రారంభించి ఎండిన భూములకు సాగునీరు అందిస్తున్నామని, త్వరలో సుమారు మూడు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు.మాజీ బీఆర్ఎస్ పాలనను "మాటల ప్రభుత్వం"గా విమర్శిస్తూ, రేవంత్ రెడ్డి సర్కారు "చేతల ప్రభుత్వం"గా కొనసాగుతోందన్నారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కుందనపల్లి గ్రామంలో లబ్ధిదారులకు చెక్కులు రేషన్ కార్డులు పంపిణీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో లబ్ధిదారులకు చెక్కులు, తెల్ల రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు. ఐదుగురికి కల్యాణలక్ష్మి, ఇద్దరికి షాదీ ముబారక్ చెక్కులు, 25 మందికి తెల్ల రేషన్ కార్డులు అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కోట్ల రూపాయలతో స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనం నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అర్హులైన వారికి ఇళ్లు, సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు నిరుపేదలకు పెద్దదిక్కుగా ఉందని అన్నారు. గ్రామాల్లో సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు, ప్రజలు కలసి పని చేయాలని సూచించారు.అదే రోజు పెద్దంపేటలో కూడా 32 మందికి రేషన్ కార్డులు, ఐదుగురికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ... రైతులకు సాగునీరు, సంక్షేమ పథకాలు అందించడంలో సర్కారు కృషి చేస్తోందని, ముర్మూర్ ఎత్తిపోతల పథకం ద్వారా ఎండిన భూములకు నీరందించామన్నారు. సుమారు 3 కోట్ల నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడతామని ప్రకటించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేతలతో ప్రజలతో ఉందని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ ఏ బి సి రెడ్డి మండల తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ టౌన్షిప్‌లోని పీటీఎస్ దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ పరిసరాల్లో ప్రతిష్ఠాత్మకంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం జరిగాయి. గోసమేత శ్రీకృష్ణభగవానుని సన్నిధిలో మహిళలు భక్తిశ్రద్ధలతో విష్ణుసహస్రనామ పారాయణం చేశారు. అనంతరం ఆలయ పూజారులు రుద్రభట్ల శ్రీకాంత్, సత్యప్రసాద్ శర్మ, ఉద్దరాజు సతీష్ శర్మల పర్యవేక్షణలో శోఢషోపచార పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది.

# ఆర్ ఎఫ్ సిఎల్ అధికారులపై ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆగ్రహం

## రైతులకు యూరియా కొరత సృష్టించేందుకు కేంద్రం కుట్రలు

## ఆర్ఎఫ్ సిఎల్ లో జరుగుతున్న అక్రమాల పై సిబిఐకి ఫిర్యాదు చేస్తా





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణాలో యూరియా కొరత సృష్టించడానికి కేంద్రప్రభుత్వం కుట్ర పన్నుతుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆరోపించారు.పెద్దపల్లి జిల్లా రామగుండం. ఎరువుల కర్మగారాన్ని శనివారం రామగుండం ఎమ్మెల్యే సందర్శించారు..అమోనియా ప్లాంట్ లో తరుచు సాంకేతిక లోపాలు తలెత్తున్నాయని,నాణ్యత లోపంతోనే అమోనియా లీకేజ్ అవుతుందని రామగుండం ప్రజలు అణుబాంబు క్రింద దినదిన గండంగా బ్రతుకుతున్నారని అక్కడి అధికారులను ప్రశ్నించారు .నాసిరకం పైపు లైన్ తో యూరియా కొరత ఏర్పడుతుందన్నారు.రైతులు నాట్లు వేసి యూరి యా కొరకు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నా రు. ఇప్పటికి నాలుగుసార్లు షెడ్ డౌన్ చేసి యూరి యా ఉత్పత్తి కి ఆటకం కలిగిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణా కు 50 శాతం యూరియా ఇవ్వవలసి ఉండగా ఇప్పుటి వరకు యూరియా ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేయటం సరైంది కాదన్నారు. వీర్లపల్లి గ్రామాన్ని తరలిం చాలని విజ్ఞప్తి చేసిన పట్టించుకోవటం లేదన్నారు .రామగుండం ఎరువుల కర్మాగారం లో జరుగుతున్న అవినీతి పై సిబిఐ కి ఫిర్యాదు



చేయనున్నట్లు చెప్పారు.రసాయనాలు ఎరువుల శాఖమంత్రిని కలిసి రామగుండం ఎరువుల కర్మగా రంలో సమస్యల పై వివరించనున్నట్లు చెప్పారు. ఎరువుల కర్మాగారం లో సమస్యల పై సిఇఓ అలోక్ సింఘా లకు వినతిపత్రం అందజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు. మహంకాళి స్వామి ఆసిఫ్ పాషా నెల కంటి రాము అధికారులు పాల్గొన్నారు. రామగుండం ఎరుల కర్మాగారం సందర్శించిన ఎమ్మెల్యేకు అధికారులు ప్లాంట్ మొత్తం చూపించారు.

# గుజ్జుల నాయకత్వంలో పెద్దపల్లిలో బిజెపి జెండా ఎగరవేస్తాం

**-ఘనంగా మాజీ ఎమ్మెల్యే రామక్రిష్ణారెడ్డి జన్మదిన వేడుకలు**



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు16 అక్షరం న్యూస్**

భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి నాయకత్వంలో పెద్దపల్లిలో కమలం జెండా ఎగురవేస్తామని బిజెపి నాయకులు ధీమా వ్యక్తం చేశారు. శనివారం గుజ్జుల 66వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన నివాసంలో కార్యకర్తలు, అభిమాను వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా భారీపూలమాలతో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ, నిజాయతి, నిబద్ధత, క్రమశిక్షణ గల బిజెపి పార్టీలో పనిచేయడం గొప్ప అనుభూతిని ఇచ్చిందన్నారు. అందుకుతగ్గట్టే ఏమీ ఆశించకుండా నిస్వార్థంగా దేశంకోసం ధర్మంకోసం పనిచేసే కార్యకర్తలతో కలిసి పనిచేయడానికి మించి ఇంకేమీ ఆశించగలమని అభిప్రాయం వ్యక్తం చేశారు. తనపట్ల నాయకులు కార్యకర్తలు, అభిమానులు చూపిస్తున్న ప్రేమకు నిజంగా పేర్కొంటూ ఉద్వేగానికి లోనయ్యారు. రాబోయే ఎన్నికల్లో కార్యకర్తల గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మరోసారి ప్రకటించారు. అంతకుముందు కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ గుజ్జుల కట్ చేశారు. జెండా చౌరస్తాలో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల సంధ్యారాణి, పల్లె సదానందం, పర్శ సమ్మన్న, వెల్మంపల్లి శ్రీనివాసరావు, జంగా చక్రధర్ రెడ్డి, అక్కెపల్లి క్రాంతి కుమార్, బెజ్జకి దిలీప్ కుమార్, ఎండి ఫహీం, చాతరాజు నరేష్, రాజం కొమురయ్య, మౌటం నర్సింగం, చాతరాజు రమేష్, బండ కరుణాకర్, అమిరిశెట్టి రమేష్, తూడి రవీందర్, అడిచర్ల స్వతంత్ర్య కుమార్, మోర మనోహర్, మేరుగు రవీందర్, ఊషణ అన్వేష్, కాసనగొట్టు విజయ్, ముస్త్యాల సంతోష్, వేల్పుల లక్ష్మినారాయణ, పాల్గొన్నారు

# కల్వచర్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 16 అక్షరం న్యూస్:**

ఇటీవల కల్వచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మేకల మారుతి యాదవ్ లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా శనివారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సభ్యులతో కలిసి సన్మానం చేయడం జరిగింది. లయన్స్ క్లబ్ ద్వారా కల్వచర్ల గ్రామంలో నిత్యవసర సరుకులు, ఉచిత కంటి ఆపరేషన్లు, ఆర్థిక సహాయం మొదలగు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి గ్రామంలోని పేద ప్రజలను సహాయం చేయాలని అలాగే ఉన్నత స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా(అర్బన్) ఉపాధ్యక్షులుగా మూల అనిల్ గౌడ్ నియామకం

**శేరిలింగంపల్లి ఆగస్టు 16 అక్షరం ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా(అర్బన్) ఉపాధ్యక్షులుగా శేరిలింగంపల్లి నియోజక వర్గానికి చెందిన మూల అనిల్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రినివాస్ రెడ్డి నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మూలా అనిల్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కి, రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అర్బన్ లో పార్టీ అభివృద్ధి కోసం సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# మల్కాపూర్ లోతట్టు ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే

**నేను ఉన్నాను ఆ ధైర్య పడకండి ధైర్యంగా ఉండండి ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**







గురువారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు అతలాకుతలమ వుతున్న రామగుండం కార్పొరేషన్ మల్కాపూర్ పరిసర ప్రాంతాలలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పర్యటించారు.శనివారం ఉదయం 9 గంటల నుంచి పారిశ్రామిక ప్రాంతంలోని శివారు, లోతట్టు ప్రాంతాలలో ఆయన అధికారులతో కలిసి పర్యటిం చారు. తీవ్ర వర్షం లోను అధికారులతో కలిసి కార్పొరేషన్ లోని సమస్యాత్మక ప్రాంతాలను ఆయన పర్యవేక్షిం చారు. ప్రధానంగా ప్రధాన మురికి కాలువలు, కల్వర్టులు, బ్రిడ్జిల వద్ద పరిస్థితిని పర్యవేక్షించారు. మల్కాపూర్ శివారులో ఉన్న కల్వర్టు వద్ద నీరు వరద నీరు నిల్వ ఉండా కుండా కాలువలో వెళ్తోందని, దీంతో అక్కడి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఇక్కడికి కల్వర్టు వద్ద వర్షా కాలంలో తీవ్ర ప్రమాద పరిస్థితులు ఉండేవని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం ఎక్కడికక్కడ డ్రైనేజీల నిర్మాణం చేపట్టడం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు స్వయంగా అధికారులతో కలిసి అన్ని ప్రాంతాలను వడ గట్టారు ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ఆయా కాలనీలలో ఉన్న ప్రజలను నేరుగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్కరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ సర్కారు ప్రజలకు నిరంతరం అండగా, అందుబాటులో ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

# ఎల్లంపల్లి ప్రాజెక్ట్ 20 గేట్లు ఎత్తి నీరు విడుదల

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం నియోజకవర్గం గోదావరి నది ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కు భారీగా వరద నీరు చేరడంతో శనివారం సాయంత్రం నుండి 20 గేట్ల ను ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నట్లు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రకటనలో తెలిపారు. ఎగువన భారీగా కురుస్తున్న వర్షాలతో పాటు కడెం ప్రాజెక్టు నీటిని వదలడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుతుంది, 20 టీఎంసీల కెపాసిటీ గల ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో. 215501 క్యూసెక్కుల నీరు చేరుతుందని తెలిపారు, ఎగువనగల కడెం ప్రాజెక్టు నుండి 161135 క్యూసెక్కుల నీరు గోదావరి నదిలో వివిధ ప్రాంతాల నుండి చేరుతున్న వరద నీరు 54366 క్యూసెక్కుల వల్ల ప్రాజెక్టుకు భారీగా నీరు అందుతుంది,ఎల్లంపల్లి నుండి హైదరాబాద్ నీటి సరఫరాకు 286 క్యూసెక్కుల నీరు, ఎన్ టి పి సి కి 121 క్యూసెక్కుల నీరు నంది పంప్ హౌస్ కు 12600 క్యూసెక్కులన్నీటిని పంపిణీ చేస్తున్నారు, నేటి సాయంత్రం నుండి ప్రాజెక్టు చెందిన 20 గేట్లు ఎత్తి 53800 క్యూసెక్కులన్నిటిని గోదావరి నది దిగువప్రాంతానికి వదులుతున్నారు, నిటిని వదలడంతో గోదావరి పరివాహక ప్రాంతాలను గ్రామాల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని నదిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు

శ్రీపాద యెల్లంపల్లి ప్రాజెక్ట్ నీటిమట్టం వివరాలు

: 16-08-2025 సాయంత్రం 6:00 గంటలకు

శ్రీపాద యెల్లంపల్లి ప్రాజెక్టులో నీటిమట్టం 147.12 మీటర్లు వద్ద నమోదైంది. పూర్తి స్థాయి నీటిమట్టం 148.00 మీటర్లు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టు సామర్థ్యం 17.7303 టీఎంసీలు వద్ద ఉంది. మొత్తం సామర్థ్యం 20.175 టీఎంసీలు.

ప్రవాహం వివరాలు:

మొత్తం తక్షణ ప్రవాహం: 2,15,501 క్యూసెక్కులు

ఎస్ఆర్ఎస్పీ: ప్రవాహం లేదు

కడెం: 1,61,135 క్యూసెక్కులు

కేచ్‌మెంట్: 54,366 క్యూసెక్కులు

నిష్క్రమణ వివరాలు:

మొత్తం తక్షణ విడుదల: 66,807 క్యూసెక్కులు

గూడెం పిహెచ్: లేదు

హెచ్ఎండబ్ల్యుఎస్: 286 క్యూసెక్కులు

ఎన్టీపీసీ: 121 క్యూసెక్కులు

వేమ్నూర్ పిహెచ్: లేదు

నంది పిహెచ్: 12,600 క్యూసెక్కులు

గేట్ల ద్వారా: 53,800 క్యూసెక్కులు

ప్రస్తుతం ప్రాజెక్టులో 62 గేట్లలో 20 గేట్లు తెరిచి నీటిని విడుదల చేస్తున్నారు.

# కాళేశ్వరం ముక్తీశ్వర శివుని దర్శించుకున్న కేసముద్రం బిఆర్ఎస్ నాయకులు

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 16/అక్షరం న్యూస్ :**



–కేసముద్రం మున్సిపాలిటీ లో ఉండబడే బి ఆర్ ఎస్ నాయకులు శనివారం కాళేశ్వరం ముక్తీశ్వర శివుని దర్శించుకుని అదేవిధంగా కేసముద్రం మండల గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ,అష్టైశ్వర్యాలతో,పాడి పంటలతో, కళకళలాడాలని ఆ దేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని పిల్ల పాపలతో సంతోషంగా జీవించాలని ఆ పరమశివు ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ మాజీ చైర్మన్ నీలం సుహాసిని – దుర్గేష్,కేసముద్రం బి ఆర్ ఎస్ మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్,వీరు నాయక్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,సురేష్,మరియు తదితరులు పరమశివుని దర్శించుకోవడం జరిగింది.

# పింగళి సోమ్మక్క పార్థివదేహానికి నివాళులర్పించిన అల్లం నాగేశ్వర్ రావు



**మహబూబాబాద్ /కేసముద్రం ఆగస్టు 16/అక్షరం న్యూస్ :–**

మున్సిపాలిటీ దన్నసరి గ్రామానికి చెందిన పింగళి సోమ్మక్క అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు పిసిసి మెంబర్ గూగులోత్ దశ్రు నాయక్, వారితోపాటు మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ సురేష్,కొండ పాపారావు,గోపాల రెడ్డయ్య,పింగళి మల్లయ్య,పింగళి ప్రసాద్, దాడువాయి శ్రీను,నర్రా అశోక్,శ్రీధర్,దీపక్, సంపత్, ఐలయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**మహబూబాబాద్/కేసముద్రం/ఆగస్టు 16/అక్షరం న్యూస్:–**

కృష్ణాష్టమి వేడుకలను మండలంలోని నారాయణపురం గ్రామంలో శనివారం నాడు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీకృష్ణుడు,గోపిక వేషధారణలో చిన్నారులు తాడూరి సహస్ర ,శ్రీవిద్య చూపులను ఆకట్టుకున్నారు . పిల్లన గ్రోవితో చిన్నారులు ఆటపాటలు అందరినీ అలరించాయి.చిన్నారులు శ్రీకృష్ణుడు గోపిక వేషధారణలో గ్రామస్తులకు కనిపించడంతో మురిచిపోతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా భారత రత్న వాజ్ పేయి వర్ధంతి వేడుకలు




**భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల ఆగస్టు 16/ అక్షరం న్యూస్/**

భారతరత్న అవార్డు గ్రహీత దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి వర్ధంతి వేడుకలను 70 వ బూత్ గణేష్ నగర్ నందు బిజెపి సీనియర్ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు అటల్ బిహారీ వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సీనియర్ నాయకులు ముత్తవరపు రత్తయ్య మాట్లాడుతూ వాజ్ పేయి మంచి వక్త మంచి కవి మేధో సంపన్నుడు రాజనీతి లో అపర చాణిక్యుడు అని అన్నారు. ప్రధానిగా దేశానికి సమర్ధవంతమైన న్యాయకత్వం అందించిన ధీశాలి. ప్రతిపక్షంలో కూర్చుంటాం కానీ అధికారం కోసం దిగజారమని ఒక ఓటు తేడాతో ప్రభుత్వాన్ని కోల్పోయి తిరిగి ప్రజా తీర్పు కొరికి ఆదర్శ నాయకుడని ఆయన అన్నారు. పార్టీలకు అతీతంగా నేటి రాజకీయ నాయకులు వాజ్ పేయి నీ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. ప్రపంచ దేశాల ఆంక్షల బెదిరింపులు లెక్కచేయకుండా ప్రోక్రాన్ అణు పరీక్షలను నిర్వహించిన ధైర్యవంతుడు అని అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశం నలుమూలల స్వర్ణ చతుర్భుజ్ జాతీయ రహదారుల రూపకర్త వాజ్ పేయి. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా దేశంలోని అన్ని గ్రామాలకు రహదారులు నిర్మించి పట్టణాలకు అనుసంధానం చేసిన మహనీయుడు వాజ్ పేయి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా ఓ బి సి జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్ సీనియర్ నాయకులు సాధం లోకనాథం పగడాల శ్రీధర్ రావు మాజీ ప్రధాన కార్యదర్శిలు పొగాకు పూర్ణచంద్ పాలెం సమ్మయ్య చిడెం గోపి ఓబీసీ జిల్లా కార్యదర్శి వేణు కుమార్ ఓ బి సి మండల అధ్యక్షుడు కొండేటి చంద్రశేఖర్ శేఖర్ చక్రధర్

# ఆధార్ మాదిరిగా భూములకు 'భూధార్' ప్రతి కమతానికీ ప్రత్యేక సంఖ్య

## ప్రతి కమతానికీ ప్రత్యేక సంఖ్య.భూముల సమగ్ర వివరాలు అందుబాటులోకి రిజిస్ట్రేషన్–మ్యుటేషన్‌కు సర్వే తప్పనిసరి చేస్తూ భూభారతి చట్టంలో సెక్షన్లు ఏర్పాటు



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 16(అక్షరం న్యూస్ )**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టబోయే భూ ఆధార్ ఆధార్ మాదిరిగా భూములకు ఆధార్ ప్రతి కమతానికి ప్రత్యేక సంఖ్య ప్రతి కమతానికి ప్రత్యేక సంఖ్య భూముల సమగ్ర వివరాలు అందుబాటులోకి! రిజిస్ట్రేషన్ మోటివేషన్ కు సర్వే తప్పనిసరి చేస్తున్న భూభారతి చట్టంలో సెక్షన్లు ఏర్పాటుఒక వ్యక్తి ఆధార్ నంబర్తో వారి వయసు, చిరునామా, సిమ్‌కార్డులు, ఆదాయ వివరాలన్నీ తెలుసుకోవచ్చు. అదే విధంగా సర్వే, ఉప సర్వే నంబర్లు, మ్యాప్, సరిహద్దులు, బీమా, నేల రకం, విస్తీర్ణం, ఎలా సంక్రమించింది, లింక్ డాక్యుమెంట్లు, బ్యాంకు రుణాలు, మార్టిగేజ్ తదితర మొదలైన భూమి గురించి సమగ్ర సమాచారాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే 'భూధార్'ను అమలు చేయనుంది. వీలైనంత త్వరగా దీన్ని అమల్లోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెవెన్యూ శాఖను ఇటీవల ఆదేశించారు.ఈ భూధార్ అమలులోకి వస్తే భూ ఆక్రమణలు, నకిలీ పత్రాల సృష్టికి అడ్డుకట్ట పడనుందని ప్రభుత్వం భావిస్తోంది. భూధార్ జారీ చేయాలంటే ప్రతి భూమిని సర్వే చేయాల్సి ఉంటుంది. భూమి సరిహద్దులను అక్షాంశాలు, రేఖాంశాలతో గుర్తించి భూధార్‌లో నమోదు చేస్తారు. దీన్ని రెండు పద్ధతుల్లో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సర్వే పూర్తికాక ముందు తాత్కాలిక, పూర్తయ్యాక పూర్తయ్యాక శాశ్వత భూధార్ అని రెండు భూధార్లు జారీ చేయనుంది.ప్రతి రిజిస్ట్రేషన్–మ్యుటేషన్కు సర్వే తప్పనిసరి చేస్తూ భూ చట్టంలో సెక్షన్లు చేశారు. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలానికి కనీసం 43 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లను ప్రభుత్వం నియమిస్తోంది. ప్రస్తుతం 7,000 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఇటీవల సర్వే నిర్వహించిన రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసిన పైలట్ గ్రామాల్లో మొదట భూధార్ కార్డులు జారీ చేస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.నంబరు నమోదు చేస్తే చాలు – రాష్ట్రంలో 70.59 లక్షల మంది రైతులు ఉండగా, 1.40 కోట్ల ఎకరాల సాగు భూములున్నాయి. భూ దస్త్రాలు యాజమాన్య హక్కుల చట్టం (ఆర్వోఆర్) కింద ప్రతి కమతానికి పట్టా పాసుబుక్ జారీ చేస్తుండగా, అందులో పలు సర్వే నంబర్ల కింద ఉన్న భూమి వివరాలు తప్ప ఏమీ ఉండటం లేదు.– భూధార్‌తో ఒక రైతుకు చెందిన భూమి సమగ్ర వివరాలు అందుబాటులోకి తీసుకురానున్నాయి. ఇందులో భాగంగా కమతాలన్నింటినీ కంప్యూటరీకరించడం, ప్రభుత్వం వద్ద భూమికి సంబంధించిన పథకాలన్నింటినీ జోడించే ప్రక్రియలను చేపట్టనున్నారు.అనంతరం ఆర్వోఆర్ 2025 భూభారతి చట్టంలోని సెక్షన్ 9(రూల్ 9) ప్రకారం రాష్ట్రంలోని ప్రతి భూమి ప్లాట్కు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను జారీ చేయనున్నారు. ఆన్‌లైన్‌లో ఈ నంబర్ను నమోదు చేయడం ద్వారా భూమి సమగ్ర వివరాలు తక్షణమే తెలుసుకునే అవకాశాలు ఉంటాయి. దీనికోసం రెవెన్యూశాఖ ఇప్పటికే కార్యాచరణ చేపట్టింది.

### డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ ఆధునికీకరణ

ఈ పథకంలో భాగంగా ప్రతి కమతానికి యూఎల్‌పిన్/భూ ఆధార్/భూధార్ జారీ చేయాలని కేంద్రం సూచిస్తోంది. పలు రాష్ట్రాలు ఇప్పటికే తాత్కాలిక లేదా శాశ్వత భూధార్ కార్డుల జారీ ప్రారంభించాయి.ప్రతి భూదస్త్రానికి పక్కాగా గుర్తింపు తీసుకురావాలన్నదే 'భూధార్'ప్రధాన లక్ష్యం. కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్న ఆ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుంది. అయితే తాత్కాలిక, శాశ్వత అనే రెండు పద్ధతులను అనుసరిస్తోంది. ప్రతి పౌరుడికీ 'ఆధార్' కేటాయించినట్లే దేశంలోని ప్రతి కమతానికీ ఒక విశిష్ట నంబర్ను కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. ఇదే భూధార్. దీనివల్ల ఆస్తులకు రికార్డు ఉంటుంది.

# నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వల్లన మునిగిన రైతుల పొలాలు

## సరైన డ్రైనేజీ లేక వరద నీటిలో మునిగిన పొలాలు –30 మంది రైతుల గోస, 50 లక్షల నష్టం వాటిల్లే ప్రమాదం

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 16/అక్షరం న్యూస్ :–**



కేసముద్రం మండల కేంద్రంలో మహమ్మద్ పట్నం శివార్లో జాతీయ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్న తరుణంలో స్థానిక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. హైవే కోసం చెరువులు,వాగులు, నీటి కాల్వలు మూసివేయబడడం తగిన డ్రైనేజీ సదుపాయాలు లేకపోవడం వల్ల భారీ వర్షాలు పడిన ప్రతిసారీ పంట పొలాలు మునిగి పోతున్నాయి.రైతులు తెలిపిన వివరాల ప్రకారం. పంట నష్టాలు దాదాపు 50 ఎకరాల్లోని వారి పంటలు నీటిలో మునిగిపోయి నష్టపోతున్నారు ఆర్థిక భారాలు అప్పులపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులు భారీగా నష్టపోయి జీవనోపాధి సంక్షోభంలో ఉన్నారు.నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారుల స్పందన లేకపోవడం. రైతుల పొలాల సమస్యపై పలుమార్లు అధికారులను సంప్రదించినా, ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం చూపలేదని రైతులు వాపోతున్నారు.నీట మునిగిన వరి పంట పొలాల రైతులు పెరుమాండ్ల అనంతరావు,రాజారామ్,ఎలిజాల యాకయ్య,గుగులోత్ రాము,మూడవత్ రెడ్యా,మల్యాల రాములు, కాసోజు యాకంతా చారి,గుండ్రేడ్డి రామ్ రెడ్డి,భూక్య లచ్చిరాం, దస్సింగ్,నునవత్ నర్సింహా, నునవత్ భావ్ సింగ్, గాదె జగదీష్ రెడ్డి, పిట్టల దశర్థ, పిట్టల ఉపేందర్, పేరుమండ్ల వెంకటమల్లు, మెద్ద వెంకన్న,సిలువేరు సుదర్శన్, నునవత్ భాస్కర్, నునవత్ బాలు తో 30 మంది రైతుల పొలాలు మునిగాయి నష్టం ఒక్కొక్క రైతుకు సుమారు లక్ష రూపాయల నష్టం 50 లక్షల నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.

### స్థానిక రైతుల డిమాండ్లు

హైవే నిర్మాణంలో సరైన డ్రైనేజీ మార్గాలను ఏర్పాటు చేయాలని, పంట నష్టాలకు తక్షణ పరిహారం చెల్లించాలని. ప్రస్తుతం నీట మునిగిన పొలాల నీరు బయటికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని,రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటూ, హైవే అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదు. కానీ, మా పంటలు మాకు జీవనాధారం రక్షించాలి. మాకు నష్టం జరిగితే పరిహారం ఇవ్వాలి అని స్పష్టం చేశారు.ఈ సమస్య తక్షణమే పరిష్కరించకపోతే,రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

# పిఆర్‌పి సాధనే లక్ష్యంగా అధికారుల పోరుకు గుర్తింపు యూనియన్ ఏఐటియుసి మద్దతు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

సింగరేణి అధికారులు తమకు రావాల్సిన పిఆర్పి కోసం చేస్తున్న నిరసన కార్యక్రమానికి గుర్తింపు యూనియన్ ఏఐటియుసి మద్దతు ప్రకటించింది.సింగరేణిలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ కీలకంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న అధికారులకు పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ చెల్లించకపోవడం దురదృష్టకరం బాధాకరం. సహజంగానే అధికారులు అంటేనే యాజమాన్యం. యాజమాన్యానికి హక్కులు, సౌకర్యాలు కల్పించడంలో సింగరేణి సంస్థతో పాటు ప్రభుత్వం కూడా ఎలాంటి లాభాలు అయినను లేదా ఎలాంటి పేమెంట్లు అయినను వెంటనే నిర్ణయం తీసుకుంటుంది అని అనుకుంటాము. ఎందుకంటే యాజమాన్యంలో భాగస్వాములైన అధికారులు వ్యక్తిగతంగాను, కుటుంబ పరంగాను మరియు ఆర్థికపరంగాను ఆనందంగా ఉంటేనే వారి వ్యక్తిగత పని విధానం మెరుగుపరచుకొని మనస్ఫూర్తిగా ఉత్పత్తి సాధనలో దృష్టి సారించే అవకాశం ఉంటుంది.

కానీ ఈ మధ్యకాలంలో ఎలాంటి పేమెంట్లు అయినను, పే స్కేల్స్ అయిననుఇవ్వడంలో యాజమాన్య ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. అందువల్ల అధికారులే పోరు బాట పట్టారు. అధికారులకు తిరుగుబాటు ఆలోచన వస్తే సహజంగానే సహాయ నిరాకరణ ఏర్పడుతుంది. తద్వారా నిర్దేశిత లక్ష్యాలు కావచ్చు, బొగ్గు రవాణా కావచ్చు లేదా సింగరేణి ఎదుర్కొంటున్న సమస్యలు కావచ్చు సకాలంలో సాకారానికి నోచుకోవు. ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ కంపెనీ పేపర్ల పైన లాభాలు చూపిస్తూ ముందుకు వెళుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులలో అధికారులు ఇబ్బంది పడటం సంస్థకు నష్టం. వారేమీ గొంతెమ్మ కోరికలు కోరడం లేదు. వారి యొక్క జీతభత్యాలలో భాగమైన పిఆర్పిని కోరితే వారి విన్నపాన్ని మన్నించకుండా అధికారులే పోరాట రూపాలు ఎంచుకొని వేజ్ బోర్డు ఉద్యోగుల వలె ఉద్యమించటం సంస్థ దొల్లతనాన్ని తెలియజేస్తుంది. అధికారులు లేకుండా ఉద్యోగులు ఎట్టి పరిస్థితులలో కూడా నిర్దేశిత లక్ష్యాలను సాధించడం జరగదు. చాలామంది అధికారులు సమర్థవంతంగా వారి వ్యక్తిగత జీవన విధానాన్ని కూడా లెక్కచేయకుండా సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నారు.

రాజకీయ జోక్యాలు, ప్రభుత్వాల పెత్తనంతో సంస్థ అడ్మినిస్ట్రేషన్ గాడి తప్పింది. ఇప్పటికే సింగరేణి సంస్థకు 40 వేల కోట్ల రూపాయలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖల ద్వారా రావలసి ఉంది. అలాగే సంస్థకు సంబంధించిన కోట్ల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం మనకు ఏమాత్రం సంబంధంలేని వాటికి ఖర్చు పెడుతూ మనల్ని నిలువునా ముంచుతుంది.ఈ మధ్య పెద్దపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా కొత్తగా నియామకం పొందిన ప్రభుత్వ ఉద్యోగులు, సింగరేణి ఉద్యోగులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇచ్చిన సందర్భంలో, వైరాలో జరిగిన జాబు మేళాకు మరియు రాజీవ్ అభయ హస్తం పేరుతొ సంస్థకు సంబంధం లేని వ్యక్తులు సివిల్ సర్వీసులో ప్రిలిమినరీ పరీక్ష పాస్ అయిన ప్రతి ఒక్కరికి లక్ష రూపాయల చొప్పున సింగరేణి కోట్లు ఖర్చు పెడుతుంది.

నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిరుద్యోగులను ప్రోత్సహించుటకు హైదరాబాదులో, ఢిల్లీలో ఉచితంగా ప్రభుత్వ సొమ్ముతో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసుకోవచ్చును. అలా కాకుండా అత్త సొమ్మును అల్లుడు దానం చేసినట్టు సింగరేణి సొమ్మును ధారా దత్తం చేయడం ఎంతవరకు సమంజసం. ఎవరికో సంబంధం లేని వ్యక్తులకు సంస్థ సొమ్మును అప్పనంగా ఇస్తూ, సంస్థ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న అధికారులకు రావలసిన పిఆర్పి విషయంలో నిర్లక్ష్యం వహించడం ఎంత మాత్రం కరెక్ట్ కాదు. తక్షణమే దీనిని సరిచేసుకొని వారికి రావలసిన పిఆర్పిని చెల్లించాలని సింగరేణి సంస్థను డిమాండ్ చేస్తున్నాము. లేనట్లయితే సింగరేణిలో కార్మికుల సమస్యలతో పాటు అధికారుల సమస్యలను కూడా జోడించి అన్ని సంఘాలను కలుపుకొని సింగరేణిలో భారీ ఉద్యమానికి తెర తీస్తామని హెచ్చరిస్తున్నాం.

## శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ఈ రోజు మార్కండేయ కాలనీలోని శ్రీకృష్ణ టెంపుల్ నందు భక్తిశ్రద్ధలతో బిజెపి రామగుండం ఇంచార్జీ లికందుల సంధ్యారాణి – పోచంలి గార్లు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు....ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి, శ్రీకృష్ణుని జన్మోత్సవం వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన బీజేపీ నాయకులు శ్రీమతి కందుల సంధ్యారాణి గారు మరియు పోచం దంపతులను ఆలయ కమిటీ తరఫున శాలువాతో ఘనంగా సన్మానించారు. వారి ఆధ్యాత్మిక చైతన్యం మరియు సేవా దృక్పథాన్ని  కమిటీ సభ్యులు అభినందించారు. ఆలయ అభివృద్ధిలో◌ారి సహకారం కోసం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎన్టీపీసీ కాజీపల్లి గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో కందుల సంధ్యారాణి గారు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామీణ ప్రజలతో కలిసిమెలిసి  విజయవంతంగా నిర్వహించారు.

## మేడిపల్లి గ్రామంలో గంజాయి మొక్కలు పెంచుతున్న యువకుడు అరెస్ట్




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
మేడిపల్లి గ్రామంలోనీ తన ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలు నాటి, అవి పెరిగిన తర్వాత అట్టి గంజాయిని అమ్ముకొని సొమ్ము చేసుకుందామనుకున్న నీలం కార్తీక్ ను నిన్న టి.ఉదయ్ కిరణ్ ఎస్ఐ ఎన్టిపిసి  అరెస్ట్ చేసి, శనివారం గౌరవ న్యాయస్థానంలో హాజరు పరచగా నిందితుడిని రిమాండ్ కు తరలించనైనది.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఏఎస్ గౌడ్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లో పనిచేస్తున్న ఆరెల్లి సత్యనారాయణ గౌడ్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న జ్యోతి నగర్ టౌన్షిప్ లోని మహాత్మా గాంధీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ఆయనకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు ఆయన అభినందించారు ఈ సంవత్సరం తనకు ఈ ఉత్తమ సేవా పురస్కారం రావడం పట్ల సత్యనారాయణ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఎన్ టి పి సి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు

## పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు,మండల కార్యదర్శులుగా నియామకం





**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 16/అక్షరం న్యూస్ :**
–కల్వల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, జంజీరాల చంద్రశేఖర్ జిల్లా ఉపాధ్యక్షులుగా గుంజి వేద ప్రకాష్ కేసముద్రం మండల కార్యదర్శిగా నియమితులయ్యారు ఇటీవల జిల్లా కేంద్రం లో జరిగిన పిఆర్టియు జిల్లా స్థాయి సమావేశంలో వీరిని నియమించినట్లు పిఆర్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మిరియాల సతీష్ రెడ్డి, చాగర్లమూడి శ్రీధర్ తెలియచేశారు వీరి నియామకం పట్ల పి ఆర్ టి యు కేసముద్రం మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్ ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి,మరియు కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నవీన్ మరియు ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# ఉద్యమాల వేగుచుక్క కామ్రేడ్ అయోధ్య

### బాధితప్రజల ధిక్కారస్వరం మూగబోయింది
### ఎర్ర జెండా గుండెల్లో ఒదిగిన దిశాలి
### అయన నిష్క్రమణ పేద వర్గాలకు లోటు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 16 ఆగస్టు/ అక్షరం న్యూస్ :** నాలుగు దశాబ్దాల ఏజెన్సీ కమ్యూనిస్టు ఉద్యమాన్ని తడిమి చూస్తే పీడిత ప్రజల మనిషి ఉద్యమాల వేగుచుక్క బొల్లోజు అయోధ్య గుర్తుకొస్తారు. అసమాన పోరాట యోధునిగా, ప్రజా సమస్యల పరిష్కారంలో మడమతిప్పని నాయకునిగా పేరున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అయోధ్య నిష్క్రమణ పేద, బాధిత ప్రజలకు తీరని లోటు ఆయన జననం సామాన్యమే అయినా బాధిత ప్రజలపక్షంవహించిన ధిక్కారస్వరం మూగబోయింది. ఆయన చేసిన పోరాటం, గమనం గమ్యం ఎర్ర జెండా గుండెల్లో ఒదిగిపోయిన తీరు నిజంగా సువర్ణ అక్షరాలతో లిఖించే అధ్యాయమే. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని తుంగతుర్తి మండలంలో గల గానబండ్ల స్వగ్రామం అయినది. అయోధ్య ఏ ప్రాంతంలో జన్మించారో అదే ప్రాంతంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదములో తుది శ్వాస విడిచారు. నూనూగు మీసాలప్రాయంలో మణుగూరు ఏజెన్సీ ప్రాంతానికి వచ్చిన అయోధ్య నాలుగు దశాబ్దాలపాటు పాటు సాగించిన రాజకీయ ప్రస్థానం ఈ ప్రాంతంలో ఓ మైలురాయిగా నిలిచింది. తొలినాల్ల నుండి కమ్యూనిస్టు భావాజాలంగల కుటుంబం కావడంతో అయోధ్య సహజంగానే ఎర్రజెండా సిద్ధాంతాలను పునికి పుచ్చుకున్నారు. ప్రస్తుత పినపాక ఏజెన్సీ ప్రాంతంలో అప్పటి నాయకులైన దాట్ల వెంకటేశ్వర బాబు, మైసా కొండయ్య, పాకాలపాటి వెంకటేశ్వరరావు (పెద్దబ్బాయి)తో కలిసి బలమైన ప్రజాఉద్యమాలు నిర్మించారు. పేదల పక్షపాతిగా, ముక్కుసూటి మనిషిగా పేరున్న ఆయన నిజం వైపు నిలబడి కొట్లాడేవారు. ఆ సమస్య పరిష్కారం కోసం ఎందాకైనా పోరాడేవారు. రెండు దశాబ్దాలుగా మణుగూరు ప్రాంతంలో ప్రధానంగా పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీకి అన్నీ తానై నిలిచారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడే ఆయన కడదాకా కమ్యూనిస్టు పార్టీలోనే కొనసాగారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో పార్టీ నిర్మాణం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తుపాకీ తూటాలకి గుండెను ఎదురొడ్డి ఎర్రజెండా దమ్మును చాటారు. పీపుల్స్ వార్ (నక్సలైట్లు మావోయిస్టులు) ఉద్యమం బలంగా ఉన్న ఈ ప్రాంతంలో ఆనాటి పీపుల్స్ వారి నాయకులు కొండన్న, మంగన్న దళం అయోధ్యని అడవుల్లోకి ఎత్తుకెళ్లి నువ్వు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేపట్టడం మా పీపుల్స్ వార్ ఉనికికి ప్రమాదంగా మారుతోందని, తక్షణమే ఆపాలంటూ పాయింట్ బ్లాక్ రేంజిలో తుపాకి ఎక్కి పెట్టినా అదరని బెదరని అయోధ్య ఎర్ర జెండా గుండెల్లో ఒదిగి పోతా....దమ్ముంటే కాల్చండంటూ ఎదురొడ్డి నిలిచిన దమ్మున్న కమ్యూనిస్టు నేత అయోధ్య. నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో జనమే తప్ప వ్యక్తిగత జీవితం లేని ఆయన తుది శ్వాస వరకు సామాన్య జీవితాన్ని గడిపారు. ఎన్నో ప్రజా ఉద్యమాలు భూ పోరాటాలు చేసి ప్రజల కోసం జైలు జీవితాన్ని గడిపారు. పినపాక నియోజకవర్గంలో జమీందారులు, పెత్తందారులు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దున్నేవాడికే భూమి దక్కాలనే నినాదంతో వేలాది ఎకరాల భూములను పేదలకు పంచారు. ఒకానొక దశలో ఓ జమీందారు అయోధ్యకు 250 ఎకరాల భూమిని రాసిస్తే దానిని కూడా తృణప్రాయంగా లెక్క కట్టి పేదలకు పంచిపెట్టిన నిజమైన కమ్యూనిస్టు. అసమానతలు లేని సమాజం, దోపిడీ లేని రాజ్యం, సంపద అందరికీ సమానంగా ఉండాలనే సిద్ధాంతాలతో ముందుకు సాగిన అయోధ్య బడుగు బలహీన వర్గాలకు అన్నగా, పేదలకు అన్నం ముద్దగా నిలిచారు. ఏదైనా పని కోసం తనని నమ్మి వచ్చిన ప్రజలకు కుల, మత, రాజకీయాలకు అతీతంగా వారి సమస్య పరిష్కారం కోసం కృషి చేసేవారు. కార్మికులు, కర్షకుల



పక్షాన నిలబడి కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాల నిర్మాణంలో కీలక భూమిక పోషించారు. హమాలీల సంఘం, గుమస్తాల సంఘం, బొగ్గు ముఠా సంఘం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ లను ముందుండి నడిపించారు. బూర్గంపాడు నియోజకవర్గ పరిధిలో కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించిన ఘనత ఆయనకే దక్కింది. దేశ రాష్ట్ర రాజకీయ అవసరాల నిమిత్తం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)అధిష్టానం తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి పనిచేశారు. సిపిఐ పొత్తుతో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యేల గెలుపులో ప్రధాన భూమికి పోషించారు. అయోధ్య తలుచుకుంటే గెలుపు ఓటములు ఇట్టే తేలిపోతాయని ఈ ప్రాంత ప్రజల్లో ఉన్న బలమైన నమ్మకం. మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని గట్టిగా నమ్మి కీలక పాత్ర పోషించిన అయోధ్య ప్రస్తుత సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి 400 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి ప్రజలను ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై చైతన్యపరిచారు. పినపాక నియోజకవర్గం లో బి టి పి ఎస్ నిర్మాణంలో కీలకంగా వ్యవహరించారు. నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న వారికి హేతుబద్ధమైన ప్యాకేజీ ఇప్పించడంతో పాటు ఆ పరిశ్రమలో ఉద్యోగాల కల్పనకు ఆయన చేసిన కృషి చిరకాలం నిలిచిపోతుంది. ఉద్యమాల స్ఫూర్తికి ప్రతిరూపంగా, అసమాన త్యాగాలకు నిలువెత్తు నిదర్శనంగా ఉన్న అయోధ్య ఎర్ర జెండా గుండెల్లో వినం రంగా ఒదిగిపోవడం ఇటు కమ్యూనిస్టు పార్టీతో పాటు పేదలకు తీరని నష్టాన్ని, శోకాన్ని మిగిల్చింది. జీవ పరిణామ క్రమంలో మనిషి మరణం తధ్యమే అయినా ఆయన చేసిన అసమాన త్యాగాలు పోరాటాలు చిరస్మరణీయంగా మిగిలే ఉంటాయి. ఎర్ర జెండా కింద పడకుండా ఎదురొడ్డి నిలిచిన ఆయన నింగికి ఎగసిన ఎర్ర తార అయ్యారు. ఆ పోరాట యోధుడు అయోధ్య నిష్క్రమణ వేళ జోహార్లు అర్పించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు ముందుకు సాగుదాం.

# రోబోటిక్స్ గాటు వేయుడు..

## రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ..

పుట్టుకతో మూత్రవిసర్జన వ్యవస్థలో ఏ లోపం ఉన్నా దాన్ని రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ ద్వారా సరిచే స్తారు. ఈ సమస్యలు పుట్టుకతోనే బయటప డవచ్చు. కొందరిలో పుట్టిన కొన్నాళ్ల తర్వాత బయటపడవచ్చు. మూత్రనాళంలో ఎక్కడ బ్లాక్ ఉన్నా ఈ సర్జరీ ద్వారా సరిచేస్తారు. అలాంటి

## అబ్‌స్ట్రక్టివ్ మెగాయురెటర్..

సర్జరీల్లో పైలోప్లాస్టీ ఒకటి. కొందరిలో పుట్టుకతోనే కిడ్నీ, మూత్రనాళం (యురెటర్) కలిసేచోట బ్లాక్ ఉంటుంది. దీన్ని పెల్విక్ యురేటర్ జంక్షన్ అబ్‌స్ట్రక్షన్ అంటారు. ఈ సమస్య కొందరిలో పుట్టుకతోనే బయటపడితే, మరికొందరిలో కొన్నాళ్ల తర్వాత బయటపడుతుంది. ఈ బ్లాక్ తీసేయడానికి, బ్లాక్ భాగాన్ని కట్ చేసి, తిరిగి కుట్లు వేస్తారు. దీన్ని పైలోప్లాస్టీ సర్జరీ అంటారు. రోబోటిక్స్ ద్వారా ఈ సర్జరీ సులువు అవుతుంది. మూత్రనాళం కిడ్నీ నుంచి బయల్దేరి, బ్లాడర్ (మూత్రాశయం)లోకి వెళ్తుంది. ఇలా మూత్ర నాళం బ్లాడర్‌లో ప్రవేశించే చోట బ్లాక్ ఏర్పడితే కిడ్నీ డ్యామేజి అవుతుంది. ఇలాంటప్పుడు కూడా బ్లాక్ ఉన్న మూత్రనాళ భాగాన్ని కత్తిరించివేసి, మిగిలిన భాగాలను తిరిగి కుట్లువేసి అతికిస్తారు.
రిఫ్లక్స్..మూత్రం కిడ్నీలో తయారై మూత్రనాళం ద్వారా బ్లాడర్‌లో ప్రవేశిస్తుంది. అక్కడినుంచి బయటికి వెళ్లిపోవడం సహజమైన ప్రక్రియ. కానీ, కొందరిలో పుట్టుకతో లోపం వల్ల మూత్రం బ్లాడర్ నుంచి బయటికి వెళ్లకుండా తిరిగి వెనక్కి కిడ్నీవైపు వెళ్లిపోతుంది. దీన్ని రిఫ్లక్స్ డిసీజ్ అంటారు. ఇలాంటప్పుడు మూత్రం కిడ్నీలోకి చేరి, ఇన్ఫెక్షన్ అవుతుంది. క్రమంగా కిడ్నీ దెబ్బతినవచ్చు. ఈ సమస్యకు కూడా
రోబోటిక్ రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ మంచి పరిష్కారం చూపిస్తుంది.

## కిడ్నీ ట్యూమర్లు..

పెద్ద పెద్ద ట్యూమర్లు ఉంటే కొన్ని సందర్భాల్లో కిడ్నీ మొత్తాన్నీ తీసేయాల్సి వస్తుంది. దీన్ని రాడికల్ నెఫ్రెక్టమీ అంటారు. కానీ, చిన్న సైజు ట్యూమర్లు ఉన్నప్పుడు కణితి వరకు మాత్రమే తీసేసి, మిగిలిన కిడ్నీని కాపాడవచ్చు. దీన్ని పార్షియల్ నెఫ్రెక్టమీ అంటారు. ఓపెన్, లాపరోస్కోపీ, రోబోటిక్ సర్జరీలన్నిటి ద్వారా కూడా పార్షియల్ నెఫ్రెక్టమీ చేయొచ్చు. కానీ రోబోటిక్స్ ద్వారా సమర్థంగా చేయవచ్చు. ట్యూమర్ తీసేసేటప్పుడు కిడ్నీని కట్ చేయాల్సి వస్తుంది. ఇలాంటప్పుడు రక్తం ఎక్కువగా పోతుంది. ఇది అరగంట కన్నా ఎక్కువ సేపు అయితే కిడ్నీ దెబ్బతింటుంది. లాపరోస్కోపీలో ఇది కష్టం అవుతుంది. అదే రోబో ద్వారా కిడ్నీ కత్తిరించడం, కుట్లు వేయడం తొందరగా అయిపోతాయి. కాబట్టి అధిక రక్తస్రావం ఉండదు. కిడ్నీ దెబ్బతినేందుకు ఆస్కారం ఉండదు.



## లాభాలూ.. నష్టాలూ..



రోబో ఒక యంత్రం కాబట్టి దానికి
మృదువైన కణజాలమేదో, గట్టిగా ఉన్నదేదో తెలియదు. కానీ, ఇందువల్ల పెద్దగా నష్టాలేమీ ఉండవు. ఇకపోతే ప్రస్తుతం కేవలం ఒకే కంపెనీ రోబో యంత్రాన్ని తయారుచేస్తున్నది. కాబట్టి ఖర్చు ఎక్కువ. ఇలాంటి వాటితో పోలిస్తే రోబోటిక్ సర్జరీతో కలిగే ప్రయోజనాలే ఎక్కువ.
కోత ఉండదు కాబట్టి ఇది మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ– అధిక రక్తస్రావం ఉండదు.
సర్జరీ తొందరగా అయిపోతుంది. 10 వంతులు ఎక్కువ మాగ్నిఫికేషన్ ఉంటుంది. అంటే చిన్నవి కూడా పదొంతులు ఎక్కువ పెద్దగా కనిపిస్తాయి.
చిన్న చిన్న నాడులు కూడా స్పష్టంగా కనిపిస్తాయి కాబట్టి పొరపాటున వాటిని కట్ చేయకుండా ఉంటారు.
ఇది పూర్తిగా రోగి భద్రతకు హామీ ఉన్న సర్జరీ. ఎలాంటి దుష్ప్రభావాలూ ఉండవు.

## ఏ సమస్యలకు...

ఓపెన్, లాపరోస్కోపీతో పోలిస్తే మూత్రపిం డాలకు సంబంధించిన సమస్యలకు రోబోటిక్ సర్జరీ ఉత్తమమైన పరిష్కారం. అవిప్రొస్టేట్ క్యాన్సర్ ప్రొస్టేట్ గ్రంథిలో సమస్యలు ఉన్నప్పుడు, ముఖ్యంగా క్యాన్సర్ ఉన్నప్పుడు దాన్ని తొలగించాల్సి వస్తుంది. దీన్ని రాడికల్ ప్రొస్టెక్టమీ అంటారు. లాపరోస్కోపీ ద్వారా ప్రొస్టేట్‌ను తీసేసినప్పుడు దాని చుట్టుపక్కలున్న చిన్న నాడులు సరిగా కనిపించవు. దీంతో అవి పొరపాటున తెగిపోయేందుకు అవకాశం ఉంది. అందువల్ల వంధ్యత్వం వస్తుంది. ప్రొస్టేట్ క్యాన్సర్ తొలగిపోయి, ప్రాణాపాయం లేకపోయినప్పటికీ వాళ్లు ఇంపొటెంట్ కావడం చాలా బాధాకరంగా ఉంటుంది. ఈ సమస్య రాకుండా సర్జరీ చేయడం రోబోటిక్స్ ద్వారా సాధ్యమవుతుంది.

# పిల్లలకూ బ్యాంకు ఖాతాలు..

## ఆ నిబంధనలు పాటించడం మస్ట్



ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతా అత్యంత అవసరంగా మారింది. ఆర్థిక లావాదేవీలన్నీ ఆన్ లైన్ లో జరుగుతున్నందున అనివార్యమైంది. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిని నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తున్నారు. దీంతో ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన బ్యాంకులో ఖాతా తీసుకుంటున్నారు. సాధారణంగా 18 ఏళ్లు దాటిన వారికి బ్యాంకు ఖాతా తెరుస్తాయన్న విషయం అందరికీ తెలిసిందే. కానీ పిల్లలకు కూడా ఇప్పుడు బ్యాంకు ఖాతాలు తీసుకోవచ్చు. ఆ వివరాలు, నిబంధనలు ఇప్పుడు తెలుసుకుందాం. దేశంలో 18 ఏళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లల పేరు మీద బ్యాంకు ఖాతాలు తీసుకోవచ్చు. దీనిలో రెండు రకాల కేటగిరీలు ఉన్నాయి. మొదటగా పదేళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలైతే బ్యాంకు ఖాతాను తల్లిదండ్రులు, చట్టపరమైన సంరక్షకుడి పేరుమీద నిర్వహించాలి. రెండో కేటగిరీలో పదేళ్లు దాటి 18 ఏళ్ల లోపు వారైతే కొన్ని నిబంధనలకు లోబడి, తల్లిదండ్రుల పర్యవేక్షణలో స్వతంత్రంగా ఖాతాను నిర్వహించవచ్చు. అంటే ఏటీఎం వినియోగం, పరిమిత ఆన్ లైన్ బ్యాంకింగ్ లావాదేవీలు చేసుకోవచ్చు. ఇలా రెండు రకాల ఖాతాలు మైనర్లకు అందుబాటులో ఉన్నాయి. మైనర్ల పేరు మీద బ్యాంకు ఖాతా ప్రారంభించడానికి వారి బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, పాస్ పోర్టు సైజు ఫోటో అవసరం. వాటితో పాటు తల్లిదండ్రులు లేదా సంరక్షకుల ఆధార్, పాన్ కార్డు జిరాక్స్ లు, పాస్ పోర్టు సైజు ఫొటోలు అందజేయాలి. ముందుగా మీ సమీపంలో మీకు నచ్చిన బ్యాంకుకు వెళ్లండి. మైనర్ ఖాతా ప్రారంభం కోసం దరఖాస్తును పూర్తి చేయండి. అవసరమైన పత్రాలు, ఫొటోలు అందజేయండి. ఏటీఎం కార్డు, నెట్ బ్యాంకింగ్ తదితర ఫీచర్లు ఎంపిక చేసుకోండి. దరఖాస్తు ఫారంపై సంతకాలు చేయండి. అనంతరం రెండు నుంచి ఐదు రోజుల్లో బ్యాంకు ఖాతా యాక్టివేట్ అవుతుంది. ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాలనుకునేవారు బ్యాంకు అధికారిక వెబ్ సైట్ ను సందర్శించండి. ఓపెన్ మైనర్ అక్కౌంట్ అనే ఆప్షన్ ను ఎంపిక చేసుకోండి. అక్కడ కనిపించిన దరఖాస్తును సక్రమంగా పూర్తి చేసి, అవసరమైన పత్రాలను అప్ లోడ్ చేయాలి.

అయితే కేవైసీ ధ్రువీకరణ కోసం బ్యాంకు శాఖకు వెళ్లే అవసరం ఉంటుంది. పిల్లల పేరు మీద బ్యాంకు ఖాతాలు ప్రారంభించడం వల్ల అనేక ఉపయోగాలు కలుగుతాయి. వారికి చిన్నతనం నుంచే పొదుపు అలవాటు అవుతుంది. డబ్బు నిర్వహణపై అవగాహన కలుగుతుంది. బ్యాంకు విధానాలు, లావాదేవీలు, డిజిటల్ సిస్టమ్ ను అర్థం చేసుకోగలుగుతారు. పొదుపు చేసిన చిన్న మొత్తాలు క్రమంగా పెరుగుతూ ఉంటాయి. వాటిపై వడ్డీ సంపాదించే అవకాశం కలుగుతుంది. పదేళ్లు దాటిన పిల్లలకు ఏటీఎం, నెట్ బ్యాంకింగ్ సౌకర్యం కల్పించినా వాటి నిర్వహణకు బ్యాంకు నిబంధనలు ఉంటాయి. ముఖ్యంగా ఏటీఎం ద్వారా రోజుకు రూ.2500 నుంచి 5 వేలు మాత్రమే విత్ డ్రా చేసుకోవాలి. ఇంటర్నెట్ బ్యాంకింగ్ లో ఎక్కువగా చూడటానికి మాత్రమే అవకాశం ఉంటుంది. లావాదేవీలకు అనుమతి చాలా పరిమితంగా ఇచ్చారు. చెక్కు పుస్తకాలు అస్సలు ఇవ్వరు. కొన్ని లావాదేవీలకు సంరక్షకుడి అనుమతి అవసరం. తల్లిదండ్రుల ఆమోదంతోనే డెబిట్ కార్డులు జారీ చేస్తారు. మైనర్లకు ఖాతాకు తెరిచిన తర్వాత వారికి 18 ఏళ్లుగా రాగానే వయోజనులుగా పరిగణించబడతారు. వారి బ్యాంకు ఖాతా.. సాధారణ పొదుపు ఖాతాగా మారుతుంది. ఆ సమయంలో అవసరమైన కేవైసీ పత్రాలను బ్యాంకుకు సమర్పించాలి. ఆ ఖాతాపై సంరక్షకుడి అధికారం ముగుస్తుంది. కొన్ని బ్యాంకులు కొత్త ఖాతా నంబర్లను జారీ చేస్తాయి. మైనర్ ఖాతా ముగిసే సమయానికి కంటే ముందుగానే బ్యాంకులు మనకు సమాచారం అందజేస్తాయి.

# బిజినెస్

## బ్యాంకు ఖాతాలో బ్యాలెన్స్ లేదా..? క్రెడిట్ కార్డుతో ఆ సమస్యకు చెక్



ప్రస్తుతం ఎక్కడ చూసినా డిజిటల్ లావాదేవీలుగా జోరుగా సాగుతున్నాయి. స్మార్ట్ ఫోన్ లోని వివిధ యాప్ లను ఉపయోగించి యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ (యూపీఐ) ద్వారా అన్ని రకాల చెల్లింపులు వేగంగా చేస్తున్నారు. రోడ్డు పక్కన ఉండే బండి వద్ద అరటి పండ్లు కొనుగోలు చేసినా, ఫైవ్ స్టార్ హెూటల్లో డిన్నర్ చేసినా డబ్బులను మాత్రం యూపీఐ ద్వారా చిటికెలో చెల్లించవచ్చు. మీకు స్మార్ట్ ఫోన్ తోపాటు, మీ పొదుపు ఖాతాలో డబ్బులు ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. అయితే కొందరికి పొదుపు ఖాతాలో డబ్బులు ఉండవు, వారి వద్ద క్రెడిట్ కార్డు మాత్రమే ఉంటుంది. మరి ఆ సమయంలో క్రెడిట్ కార్డు ద్వారా యూపీఐ లావాదేవీలు చేసే వీలుంటుందా, నిబంధనలు ఏమి చెబుతున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) 2022లో విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. యూపీఐ వినియోగదారులు తమ రూపే క్రెడిట్ కార్డులను ఖాతాకు లింక్ చేసుకుని లావాదేవీలు జరపొచ్చు. వారి పొదుపు ఖాతాలో డబ్బులు లేని సమయంలో రూపే క్రెడిట్ కార్డులో మొత్తాన్ని యూపీఐ లావాదేవీలకు ఉపయోగించుకోవచ్చు. దీని వల్ల వారి అవసరాలు తీరడంతో పాటు క్యాష్ బ్యాక్ లు, బహుమతులు కూడా లభిస్తాయి. ప్రస్తుతం వివిధ బ్యాంకులు కూడా తమ ఖాతాదారులను ఆకట్టుకునేందుకు యూపీఐ లావాదేవీలు జరుపుకొనే క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టాయి. వీటి వినియోగంపై కస్టమర్లకు 3 నుంచి 5 శాతం క్యాష్ బ్యాక్ కూడా అందిస్తున్నాయి. బ్యాంకు ఖాతాకు బదులుగా యూపీఐ క్రెడిట్ కార్డును ఉపయోగించి కస్టమర్లు అన్ని రకాల లావాదేవీలు చేసుకోవచ్చు. అయితే వీటిపై కొన్ని నిబంధనలు విధించారు. కస్టమర్ టు మర్చంట్ (సీ2ఎం) లావాదేవీలకు మాత్రమే యూపీఐ క్రెడిట్ కార్డు ఉపయోగపడుతుంది. అంటే ఏదైనా వస్తువులు కొనుగోలు చేసినప్పుడు, హెూటళ్లలో బిల్లు కట్టినప్పుడు వాడుకోవచ్చు. అంటే వ్యాపారులతో జరిపే లావాదేవీలకు మాత్రమే వీలుంటుంది. అలాగే పీర్ టు పీర్ (పీ2పీ) బదిలీలకు ఈ కార్డు ద్వారా లావాదేవీలు జరగవు. అంటే కుటుంబ సభ్యులు, స్నేహితులకు డబ్బులు బదిలీ చేయడానికి అంగీకరించదు. యజమానికి ఇంటి అద్దెను చెల్లించడానికి కూడా వీలుండదు. యూపీఐ క్రెడిట్ కార్డు ద్వారా ఒక వ్యాపారికి డబ్బులు చెల్లిస్తున్నప్పుడు, అతడి క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే మన ఫోన్ లో క్రెడిట్ కార్డు ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని ఓకే చేస్తే చెల్లింపు పూర్తవుతుంది. అదే సమయంలో స్నేహితులకు డబ్బులు బదిలీ చేస్తే మాత్రం ఆ ఆప్షన్ కనిపించదు. అలాగే సీ2సీ చెల్లింపులకు మాత్రమే యూపీఐ రివార్డులు వర్తిస్తాయి. క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లింపులను ప్రాసెస్ చేయడం కోసం బ్యాంకులు లేదా సంస్థలకు వ్యాపారులు మర్చంట్ డిస్కౌంట రేటు (ఎండీఆర్) పేరుతో కొంత చార్జీ చెల్లించాలి. దీన్ని ఇష్టపడని కొందరు వ్యాపారులు క్రెడిట్ కార్డు లావాదేవీలను అంగీకరించరు. అయితే ఖాతాదారులకు మాత్రం ఉపయోగంగా ఉంటాయి. యూపీఐ క్రెడిట్ కార్డులను దాదాపు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగాల బ్యాంకులు అందజేస్తున్నాయి.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## నవజాత శిశివుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలివే!

వర్షాకాలం వచ్చిందంటే ఛ్లాలు పిల్లలు పదే పదే అనారోగ్యానికి గురి అవుతుంటారు. అందుకే ఈ వర్షాకాలంలో తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు. ముఖ్యంగా తప్పకుండా కొన్ని టిప్స్ పాటించాలంట. అవి ఏవో ఇప్పుడు చూద్దాం. వర్షాకాలంలో నవజాత శిశువుల విషయంలో తల్లిదండ్రులు చాలా భయపడిపోతుంటారు. ఎందుకంటే ఈ సమయంలో వారు పదే పదే అనారోగ్యానికి గురి అవుతారు. అందుకే వారి విషయంలో తప్పకుండా ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని చెబుతుంటారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా ఇంటి శుభ్రత, ఆహారం, నిద్ర విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలంట. వర్షాకాలంలో అప్పుడే పుట్టిన పిల్లలకు తప్పకుండా ప్రతి రెండు లేదా మూడు గంటలకు ఒకసారి పాలు ఇవ్వాలంట. అంతే కాకుండా వారికి పాలు సరిపోయాయో లేదో కూడా చూడాలంట. ఎందుకంటే కొన్ని సార్లు పిల్లలు పాలు తాగిన తర్వాత కూడా వేళ్లు చప్పరించడం వంటి పనులు చేస్తుంటారు. ఇది వారి ఆకలికి సంకేతం కావచ్చు. అందువలన వారికి సరిపడ పాలు పట్టాలి. దాదాపు 24 గంటల్లో ఎనిమిది నుంచి 12 సార్లు పాలు పట్టాలంట. ఇక చాలా మందిలో వర్షాకాలంలో శిశువుకు ఎన్నిసార్లు స్నానం చేయించాలి. రోజుకు రెండు సార్లు స్నానం చేయించడం మంచిదేనా ? కాదా అనే అనుమానం ఉంటుంది. అయితే అప్పుడే పుట్టిన చిన్న పిల్లలకు వారానికి కనీసం మూడుసార్లు స్నానం చేయించాలంట. ముఖ్యంగా బొడ్డు తాడు తెగిపోయే వరకు, టబ్‌లో స్నానం చేయడానికి బదులుగా స్పాంజ్ బాత్ ఇవ్వడం చాలా మంచిదంట.

తేమతో కూడిన వాతావరణం వలన కొన్ని సార్లు పిల్లల నిద్రకు ఆటంకం కలిగిస్తాయి. అందువలన ప్రతి తల్లి ఈ విషయంలో చాలా జాగ్రత్త తీసుకోవాలంట. క్రమం తప్పకుండా మీ బిడ్డ నిద్రపోయేందుకు వెచ్చటి వాతావరణం సృష్టించాలి. మెత్తటి వెచ్చటి వస్త్రాల్లో పడుకోబెట్టాలి.



## గోల్డెన్ వాటర్.. అమృతం కన్నా పవర్‌ఫుల్.. ఓ గ్లాసుడు తాగితే ఈ సమస్యలన్నీ బలాదూరే..



ఉదయం తీసుకునే మొదటి ఆహారం లేదా పానీయం.. మీ ఆరోగ్యం భవిష్యత్తులో ఎలా ఉంటుందో నిర్ణయిస్తుంది. మీరు ఖాళీ కడుపుతో ఆరోగ్యకరమైన ఆహారం తిన్నా.. లేదా పానీయం తాగినా మీరు రోజంతా చురుగ్గా ఉంటారు.. కానీ మీరు మీ రోజును జంక్ ఫుడ్ లేదా అనారోగ్యకరమైన పానీయాలు, పదార్థాలతో ప్రారంభిస్తే, వ్యాధులు వెంటనే చుట్టుముడుతాయి.. ఉదయం తీసుకునే మొదటి ఆహారం లేదా పానీయం.. మీ ఆరోగ్యం భవిష్యత్తులో ఎలా ఉంటుందో నిర్ణయిస్తుంది. మీరు ఖాళీ కడుపుతో ఆరోగ్యకరమైన ఆహారం తిన్నా.. లేదా పానీయం తాగినా మీరు రోజంతా చురుగ్గా ఉంటారు.. కానీ మీరు మీ రోజును జంక్ ఫుడ్ లేదా అనారోగ్యకరమైన పానీయాలు, పదార్థాలతో ప్రారంభిస్తే, వ్యాధులు వెంటనే చుట్టుముడుతాయి.. కానీ ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే ఆరోగ్యకరమైన ఆహారం అంటే ఏమిటి.. ఆరోగ్యకరమైన పదార్థాలను ఎలా తీసుకోవాలి.. అనే దానిపై తరచూ సందేహం ఏర్పడుతుంటుంది.. అయితే.. తేలికైన పానీయాలు, ఆహారం అన్ని ఆరోగ్యానికి మంచివేనని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. ప్రకృతి ప్రసాదించిన మొక్కలు, సహజ పదార్థాలు మన శరీరానికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి.. అలాగే.. ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఈ కథనంలో పసుపు నీరు ప్రయోజనాలు ఏంటి..? ఖాళీ కడుపుతో తీసుకుంటే.. శరీరానికి ఎలాంటి ప్రయోజనం చేకూరుస్తుంది..? అనే వివరాలను తెలుసుకుందాం..పసుపు అనేది భారతీయ వంటశాలలలో ఉపయోగించే ఒక సాధారణమైన పదార్థంగా భావిస్తారు.. కానీ పసుపు చాలా శక్తివంతమైన మసాలా దినుసు.. దీనిలో ఉండే కర్కుమిన్ శాస్త్రీయంగా యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, రోగనిరోధక శక్తిని పెంచేదిగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా పసుపును ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటితో తీసుకుంటే, దాని ప్రయోజనాలు మరింత పెరుగుతాయి. ఆయుర్వేదం %-% సైన్స్ రెండూ పసుపు నీరు ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుందని ధృవీకరిస్తున్నాయి. ఢిల్లీ ప్రభుత్వ ఆయుర్వేద విభాగంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.పి. పరాశర్.. దీని గురించి ప్రయోజనాలతోపాటు.. ఎన్నో విషయాలను చెప్పారు .గోరువెచ్చని పసుపు నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది.

జీవక్రియను చురుగ్గా ఉంచుతుంది. ఉదయాన్నే దీన్ని తాగడం వల్ల మీరు రోజంతా తేలికగా ఉన్నట్లు అనిపిస్తుంది. పసుపులో ఉండే లక్షణాలు జీర్ణ ఎంజైమ్‌లను సక్రియం చేస్తాయి.. ఇది ఆహారాన్ని త్వరగా, సరిగ్గా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇది గ్యాస్, మలబద్ధకం, ఆమ్లత్వం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ప్రేగులను శుభ్రపరచడంలో కూడా సహాయపడుతుంది. పసుపులో ఉండే కుర్కుమిన్ శరీర రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇది బ్యాక్టీరియా వైరస్లతో పోరాడటానికి సహాయపడుతుంది. పసుపు నీటిని రోజూ తాగడం వల్ల జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులు నివారిస్తాయి. పసుపు జీవక్రియను వేగవంతం చేస్తుంది. కొవ్వు కణాలు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. గోరువెచ్చని నీరు, నిమ్మకాయతో కలిపి తీసుకుంటే, ఇది బొడ్డు కొవ్వు (బెల్లీ ఫ్యాట్) ను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. చర్మాన్ని స్పష్టంగా ప్రకాశవంతంగా చేస్తుందిపసుపులోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. ఇది చర్మాన్ని ప్రకాశవంతంగా ఉంచుతుంది. ఇది మొటిమలు, మచ్చలను వదిలించుకోవడానికి కూడా సహాయపడుతుంది. చర్మం సహజంగా మెరుస్తూ ఉంటుంది. వాపు కీళ్ల నొప్పి నుండి ఉపశమనం పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కీళ్ల వాపు, ఆర్థరైటిస్, కండరాల నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తాయి. ఉదయం పసుపు నీరు తాగడం వల్ల శరీరంలో వాపు ప్రతిస్పందన తగ్గుతుంది. పసుపును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సమతుల్యం అవుతాయని , చెడు కొలెస్ట్రాల్ (%ాణా%) తగ్గుతుందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉండవచ్చు (కానీ వైద్యుడిని సంప్రదించడం అవసరం). కలిగించే ఎంజైమ్‌లను అడ్డుకుంటుంది. అదే సమయంలో, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ నివేదిక ప్రకారం పసుపులో యాంటీఆక్సిడెంట్, రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలు ఉన్నాయని, ఇవి క్యాన్సర్ గుండె జబ్బులతో పోరాడటానికి సహాయపడతాయని పేర్కొంది. దీనితో పాటు, ఆయుర్వేద పరిశోధన కూడా పసుపును "సహజ యాంటీబయాటిక్"గా పరిగణిస్తుంది. ఇది శరీరాన్ని లోపలి నుండి శుభ్రపరుస్తుంది. ఒక కప్పు గోరువెచ్చని నీటిలో అర టీస్పూన్ పసుపు పొడి (సేంద్రీయమైనది) కలపండి. మీకు కావాలంటే, నిమ్మరసం చిటికెడు నల్ల మిరియాలు కూడా జోడించవచ్చు (నల్ల మిరియాలు కర్కుమిన్ ప్రభావాన్ని పెంచుతాయి). దీనితో పాటు, పచ్చి పసుపును నీటిలో గట్టిగా కలపండి. కొన్ని నిమిషాలు మరిగించి చల్లబరచండి. ఆ తర్వాత వడకట్టి త్రాగండి. కొంతమందికి పసుపు అలెర్జీ కావచ్చునని డాక్టర్ పరాశర్ అంటున్నారు. అలాంటి వారితోపాటు.. ఏమైనా సమస్యలతో బాధపడుతుంటే.. వైద్యుల సలహా మేరకు మాత్రమే పసుపును తీసుకోవాలని సూచిస్తున్నారు.

## పాండురంగాపురం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు ,**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 16 ఆగస్టు /అక్షరం న్యూస్: పాండురంగాపురం యూత్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా శ్రీకృష్ణ పరమాత్మకు ప్రత్యేక పూజలు చేశారు,,మహిళలు యువకులు ఉత్సాహంగా హాజరు అయ్యారు, ఈ కార్యక్రమం లో అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర యువజన సెక్రటరీ వల్లపు యాకయ్య యాదవ్,గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్,జిల్లా సెక్రటరీ కుక్కల సాంబయ్య, మారుతి శ్రీనివాస్, ఆమడగాని జయ ప్రకాష్,బొబ్బల వెంకట్, అనుదిప్ యాదవ్ ఆర్గనైజర్, జల్లారాపు చందు,చంటి యాదవ మండల ప్రెసిడెంట్ మార్గం అంకయ్య యాదవ్, మండల యూత్ అధ్యక్షులు ఇట్టేబోయిన రాజశేఖర్, గ్రామ అధ్యక్షులు మన్నెం రాంబాబు, ఎర్రగడ్డ ప్రభాకర్, పసల రాంబాబు, మారుతి నవీన్,పెరుగు ప్రశాంత్, పోతురాజు పవన్,చీమల కుమారస్వామి, రవీందర్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, భరత్ రాజ్, ఎర్రగడ్డ కృష్ణం రాజు, సోమబోయిన రమేష్, గుండాల నాగరాజు, దాసరి రమేష్ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా నాయకులు, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్,గుండాల వెంకట నారాయణ, మార్గం పవన్ కుమార్, పెరుగు యస్వంత్. చల్లా లింగయ్య, ముంతా బుచ్చయ్య, దర్గయ్య, సురేష్ తదితరులు పాల్గోన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన టి పి సి సి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు

**అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అశ్వరావుపేట/ 16 ఆగస్టు/ అక్షరం న్యూస్ :అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలొ 21న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన, బహిరంగ సభ నేపథ్యంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఎస్పీ కోహిత్ రాజు,టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు సభ ప్రాంగణాన్ని, పార్కింగ్ స్థలం ఏర్పాట్లను పరిశీలించారు.వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అదికారులు పాల్గొన్నారు.

## రెడ్ అలర్ట్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /16 ఆగస్ట్/ అక్షర న్యూస్ : వాతావరణ శాఖ తెలిపినట్లుగా, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రస్తుతానికి పెద్ద వర్షపాతం లేనప్పటికీ, వర్షాల తీవ్రత పెరిగే అవకాశముందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ తెలిపారు.దీని నేపథ్యంలో జిల్లా రెడ్ అలర్ట్ లో ఉందని కలెక్టర్ పేర్కొని, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి వెంటనే గ్రామాలు, రైతులు, స్థానిక సిబ్బంది మరియు ప్రజలకు సమాచారాన్ని చేరవేయాలని ఆదేశించారు.రైతులు ముఖ్యంగా సాయంత్రం తర్వాత వాగులు, పొలాలకు వెళ్లకూడదని హెచ్చరిస్తూ, ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ప్రమాదాల సందర్భంలో లేదా సహాయం కావాలనిపించినప్పుడు, ఇప్పటికే ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములను సంప్రదించవచ్చునని తెలిపారు.

ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్లు:

కలెక్టర్ ఆఫీస్, భద్రాద్రి కొత్తగూడెం ఏ పాల్వంచ 08744-24195093929 19743 (వాట్సప్)సబ్ కలెక్టర్ ఆఫీస్, భద్రాచలం08743-232444 93479 10737 (వాట్సప్)

ఐ టి డీ ఏ, భద్రాచలం 79952 68352 జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు పై నంబర్లకు సమాచారం ఇవ్వగలరని జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం, కోరారు.

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 16 ఆగస్టు/ అక్షరం న్యూస్: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఉదయం చంద్రుగొండ మండలం బెండాలంపాడు గ్రామంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామంలో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు.

కలెక్టర్ మాట్లాడుతూ %-%ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సభాస్థల నిర్మాణం, వేదిక రూపకల్పన, అతిథుల కూర్చునే సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లు, రవాణా, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరం, అగ్నిమాపక సిబ్బంది, భద్రతా చర్యలు వంటి అంశాలను నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఉన్నత ప్రమాణాలతో ఉండాలని, ఎక్కడా చిన్నపాటి లోపం చోటుచేసుకోకుండా శాఖల అధికారి స్థాయి నుండి ఫీల్డ్ స్థాయి సిబ్బంది వరకు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ, విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయాలు నిరంతరంగా ఉండేలా చూడాలని సూచించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంలో సమగ్ర భద్రతా చర్యలు చేపడతామని, హెలిప్యాడ్ ప్రదేశంలో ముఖ్యమంత్రి కాన్వాయ్ మినహాయించి వేరే వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ప్రతి విభాగం అధికారులు తమ తమ బాధ్యతలను సమయానికి పూర్తి చేసి, సమన్వయంతో పనిచేస్తే పర్యటనలో ఎటువంటి ఆటంకం కలగదని సూచించారు.

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బెండాలపాడు గ్రామంలో జరిగే సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు శ్రద్ధ వహించాలని కోరారు.అనంతరం కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే కలిసి బెండాలపాడు, చంద్రుగొండ, దామరచర్ల, మద్దుకూరు గ్రామాలలోని సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుజ్జుల జన్మదిన వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 16(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామఆలో భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలను బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం పలువురికి స్వీట్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు మరిన్ని సేవలు చేస్తూ ఇంకా మరిన్ని పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేయాలని ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఆయనపై ఎప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో పృథ్వీరాజ్ తో పాటు మేడగొని రమేష్ గొడుగు బిక్షపతి శనిగరపు రవీందర్ సిరిసిటీ వీరస్వామి గౌడ్ సూర్యనారాయణ తో పాటు శ్రీనివాస్ సాయి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గము ఏకగ్రీవంగాఎన్నిక



భద్రాద్రికొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు16 /అక్షరంన్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీ పులికంటి వెంకటేశ్వర్లు సమక్షంలో తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం భద్రాచలం సమితి యూనిట్ నూతన కార్యవర్గము ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది ఇందులో భాగంగా బూర్గంపాడు, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, మండలాలలో పనిచేస్తున్నటువంటి నాలుగో తరగతి ఉద్యోగులందరూ పాల్గొని ఈ క్రింది వారిని ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా పెరుమాళ్ళ అజయ్ కుమార్, కార్యదర్శిగా కె సందీప్, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీమతి మడివి రత్తమ్మ, ఉపాధ్యక్షులుగా కే లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా ఎన్ మోహన్ రావు, కోశాధికారిగా జి సుబాకర్, కో ఆప్షన్ సభ్యులుగా యస్ కే యూసుఫ్, మహిళా అధ్యక్షురాలుగా బి. అనిత, కార్యదర్శిగా ఎస్ స్వాతి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

## చరిత్ర సృష్టించిన సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు అభినందించిన భద్రాచలం ఏఎస్పి.

**భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి.**




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 16 /అక్షరం న్యూస్ : కేరళ రాష్ట్రంలో ఆగస్టు 2 నుండి 7 వరకు నిర్వహించిన జాతీయస్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో నాలుగు బంగారు పతకాలు సాధించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావుని భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ అభినందించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి మాట్లాడుతూ కష్టపడితే సాధించలేనిది ఏమీ ఉండదని నిరూపించినటువంటి వ్యక్తి డివి శంకర్రావు అని కొనియాడారు.డెబ్బై మూడు (73) సంవత్సరాల వయసులో కూడా, పది సంవత్సరాల క్రితం హార్ట్ కి బైపాస్ సర్జరీ అయ్యి కూడా దీక్షా పట్టుదలతో, పవర్ లిఫ్టింగ్ క్రీడలో ఆరు నెలల అనతి కాలములోనే పట్టు సాధించి జిల్లా, రాష్ట్ర స్థాయిలను అధిగమించి, జాతీయ స్థాయిలో నాలుగు బంగారు పతకాలను గెలుచుకొని చరిత్ర సృష్టించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్ రావు అని తెలిపారు.పవర్ లిఫ్టింగ్ ఇండియా కాంపిటీషన్ చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని సృష్టించారని తెలిపారు. అంతేకాకుండా ఆరోగ్య సమస్యలు జీవితాన్ని నిర్వచించలేవని , ప్రయత్నానికి వయసు అడ్డంకి కాదని, దృఢ సంకల్పం ఉంటే అడ్డంకులను మైలురాళ్లుగా మారుస్తుందని తెలిపారు. ఈ విజయం వృద్ధాప్యానికి పరిమితం అయ్యి అనారోగ్య సమస్యలు చుట్టూ ముట్టిన వాళ్లకు నూతన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు అన్న చందాన సందేశాత్మకంగా వుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివి శంకర్రావు , సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి.వి.రామిరెడ్డి, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్...

- **మా ఇంట్లో కూడా కృష్ణాష్టమి వేడుకలు.**
- **ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి.**
- **కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**





కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 16/అక్షరం న్యూస్:హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ కృష్ణుడిని కోరుకుంటున్నానని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు..శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా జమ్మికుంట,హుజురాబాద్ పట్టణాల్లో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఉదయం మా ఇంట్లో కూడా కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనడం జరిగిందని,ఈ సందర్భంగా కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.చిన్నారులు శ్రీ కృష్ణుని వేషధారణలో ఉండగా వారిని దగ్గరికి తీసుకుని ముచ్చటించారు, మరోవైపు ఉట్టికొట్టే కార్యక్రమాన్ని స్వయంగా వీక్షించారు ప్రణవ్.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్, టౌన్ సిఐ రామకృష్ణ గౌడ్, నిర్వాహకులు రాజు యాదవ్,పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఏఐయుకేఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి.

- రైతులకి గిట్టుబాటు ధరను నిర్ణయించాలి. ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.
- రైతులకు సబ్సిడీలో వ్యవసాయం సంబంధించిన పురుగుమందులు విత్తనాలు ఇవ్వాలి.
- ప్రవేట్ ఫెర్టిలైజర్ షాపుల యాజమాన్యాలు ప్రజల్ని మోసం చేస్తున్న షాపుల్ని గుర్తించి లైసెన్సులు రద్దు చేయాలి.
- అగ్రికల్చర్ అధికారులు ఫెర్టిలైజర్ షాపులు వారు చేస్తున్న మోసాలపై వారిపై దాడి నిర్వహించాలి శాంపిల్ మందుల్ని నకిలీ మందుల్ని అమ్ముతున్న వారిని గుర్తించి ఆ షాప్ ని రద్దు చేయాలి.
- ఎ ఐ యు కె ఎస్ అఖిల భారత ఐక్య రైతు సంఘం.
- రాష్ట్ర మహాసభ ల పోస్ట్ రావిష్కరణ.




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 16 /అక్షరం న్యూస్ : పట్టణంలో అశోక్ నగర్ కాలనీ డీవీకే భవనంలో ఏఐయుకేఎస్ అఖిల భారత ఐక్య రైతు సంఘం ప్రథమ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు దాసరి సాయన్న మాట్లాడుతూ. ఈనెల 25 ,26 తేదీలలో మహబూబ్ బాద్ నగరంలో మహాసభలు జరుగుతున్నాయి ఈ మహాసభలకు దేశంలో ఉన్న ప్రముఖ రైతు సంఘాల నాయకులు,ప్రముఖులు మేధావులు రాబోతున్నారని వారు అన్నారు. 25 తేదీ రోజున మధ్యాహ్నం 12 గంటలకి రైతు మహా ప్రదర్శన బహిరంగ సభ ఉంటుంది ఈ బహిరంగ సభకి రైతులు ప్రజలు అందరూ రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో రైతుల బాధలు కష్టాల్ని చర్చించి వారి యొక్క డిమాండ్స్ ని పరిష్కారం మార్గానికి పోరాటాలు నిర్వహించాలని ఈ మహాసభ వేదిక కాబోతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో చేయలేదని వారు మండిపడ్డారు .రైతులకు గిట్టుబాటు ధర రుణమాఫీ విత్తనాలు పురుగుమందులు సబ్సిడీలో ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఫెర్టిలైజర్ షాపులు వారు నకిలీ విత్తనాలు నకిలీ పురుగుమందులు రైతులపై భారమైన ధరలు వేసి వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్న అగ్రికల్చర్ అధికారులు స్పందించే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తీసుకున్న పురుగుమందుల కి మందు కట్టలకు బారు వడ్డీ వేసి లక్ష రూపాయలను వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వాలు ప్రభుత్వ అధికారులు రైతులు పడుతున్న కష్టాలని షాపులు చేస్తున్న మోసాల మీద స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈనెల 25, 26 తేదీలలో జరుగుతున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు భాస్కర్ అన్న, కృష్ణవేణి, షకీరా, శివ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి మత్తు పానీయాలు నిషేధం కోసం ప్రతి ఒక్కరి బాధ్యత ఎస్సై దీకొండ రమేష్

ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 16(అక్షరం న్యూస్)

మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదాం అని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ అన్నారు ఈ సందర్భంగా పోత్కాపల్లి గ్రామంలో నాషా ముక్త్ భారత్ అభియాన్-2025 లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం లో నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది తో మరియు ప్రజలతో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయించారు

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అభియాన్. ను అమలు చేస్తోందని అన్నారు. ఈ అవగాహన ప్రచారం యొక్క 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు పోత్కపల్లి లో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా , సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి




అక్రమ రవాణా సరఫరా సాగుచేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి, షీట్స్ ఓపెన్ చేసి పీడియాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి మన ఐక్య నిబద్ధతకు శక్తివంతమైన చిహ్నంగా ఉపయోగపడుతుంది అన్నారు.

ఎస్సై గారు పోలీస్ సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారులినేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

## వరద ప్రభావిత ప్రాంతాన్ని పర్శిలించిన ఎమ్మెల్యే కాంతారావు



మద్నూర్ /ఆగస్టు 16 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)

మద్నూర్ మండలం చిన్న ఎక్లారా గ్రామంలో అకాల వర్షాల వల్ల చెక్ డ్యామ్ కు సంబంధించిన కెనాల్స్ తెగిపోయి గ్రామం ముంపుకు గురైంది.నీట మునిగిన ప్రాంతాలను ఈరోజు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అధికారులతో కలిసి పరిశీలించారు..గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాసిరకం పనులతో నిర్మించిన చెక్ డ్యామ్ నాణ్యత లోపించి దెబ్బతినడంతో ఈ పరిస్థితికి కారణమని ఎమ్మెల్యే తెలిపారు..చెక్ డ్యామ్ మరియు కెనాల్స్ ను పునర్నిర్మించేందుకు అంచనా వ్యయాన్ని రూపొందించాలని అధికారులకు చెప్పారు.ఎమ్మెల్యే తానే స్వయంగా వాటి నిర్మాణానికి సంబంధించిన డ్రాయింగ్స్ వేసి అధికారులకు వివరించారు..అధికారుల బృందం జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదిక రూపొందించి ఇవ్వాలని,ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందేలా చేస్తానని ఎమ్మెల్యే గారు తెలిపారు..వర్షాలు తగ్గి పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు..

## వరద ప్రాంతాలను తక్షణ ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి



మద్నూర్ /ఆగస్టు 16 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)

జుక్కల్ మద్నూర్ ప్రధాన రహదారి మధ్యన ఉన్న అంతపూర్, తడ్గూర్ వాగులు పొంగి పొర్లయి, అదేవిధంగా దిగువ భాగాన ఉన్న సోమూర్, చిన్న ఎక్లారా గ్రామాల మధ్యలో ఉన్న లో లెవెల్ వంతెనల పై నుండి వరద పారడం తో రోడ్లు పాడయి పోయాయి. ఈ ప్రాంతాలను సందర్శించిన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి గారు మాట్లాడుతూ... పాడైపోయిన రోడ్లకు వెంటనే తాత్కాలిక మరమ్మత్తులు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మద్నూర్ జుక్కల్ రహదారిలో అంతపూర్ తడ్గూర్ వద్ద వాగు వరద దాటికి పాడైపోయిన రోడ్డును వరద తగ్గి, రోడ్డు రిపేర్ అయ్యేంత వరకు రోడ్డును మూసి వేస్తున్నట్లు తెలిపారు. ఇంక ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు (భారీ వర్షాలు ఉన్నందున) ప్రజలు ఇంటి నుండి బయటకు రావొద్దు అన్నారు. జుక్కల్, మద్నూర్ మండలాల మధ్య గ్రామాల మధ్యలో వర్షాలకు వాగులు పొంగి పొర్లు తున్నాయి కాబట్టి ప్రజలు వర్షాలు తగ్గే వరకు మరి ముఖ్యంగా రాత్రి సమయాలలో ప్రజలు ఎవరు ప్రయాణాలు చేయరాదు అన్నారు. సబ్ కలెక్టర్ గారి వెంట మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్, ఎంపీడీఓ రాణి, మండల బిచ్కుంద సి. ఐ. రవి కుమార్, ఎస్. ఐ. విజయ్, ఆర్. అండ్. బి. ఏ. ఈ. , మండల గిర్దవార్ ఏం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ష ప్రభవాని కి గురైన ఇంటి పరశీలన



మద్నూర్ /ఆగస్టు 16 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

డోంగ్లీ మండలం మొఘ గ్రామంలో వర్ష ప్రభావానికి గురైన శితిలా స్థితిలో ఉన్నటువంటి ఇంటిని మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, రెవిన్యూ శాఖ సిబ్బంది హన్మంత్, గ్రామ పంచాయతీ సెక్రటరీ నందు వర్షానికి దెబ్బ తిన్నా ఇంటిని పర్శిలించారు. అధిక వర్షాలు పడటం తో మట్టి ఇండ్లు కూలిపోయే స్థితులో ఉన్నా ఇంటి కుటుంబ సభ్యులతో మాట్లాడటం జరిగింది. వర్షాలు అధికం అవుతేయ్ ఆ కుటుంబ సభ్యులను తాత్కాలికంగా గ్రామ పంచాయతీ భవనం లేకుంటే ప్రభుత్వ పాఠశాలలో తాత్కాలిక నివాసం ఏర్పార్చడం జరుగుతుందని తెలిపారు.

## లిపేకాట స్థావరం పై గోదావరిఖని వన్ టౌన్ పోలీసుల ఆకస్మిక దాడి

ఐదుగురు పేకాట రాయుళ్ళ అరెస్ట్ 1,06,000./- రూపాయల నగదు,04 మొబైల్ ఫోన్ లు స్వాధీనం

లిపరారిలో మరో ముగ్గురు...

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి 5 ఇంక్లైన్, ఈద్గా వెనుక చెట్ల పొదలలో నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై దాడి చేసి, పేకాట ఆడుతున్న ఐదుగురు జూదరులని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1,06,000/- రూపాయల నగదు, 03 సెల్ ఫోన్ లు 52పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. పోలీసు వారి రాకను గమనించి ముగ్గురు పారిపోవడం జరిగింది. పట్టుబడిన వారిని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేయడం జరిగింది.

నిందితుల వివరాలు

%ూ%-1) మహమ్మద్ బసిరుద్దీన్ %ం/శీ% మోహినుద్దీన్ , 46%ఎతీం%,అశోక్ నగర్, గోదావరిఖని.%ూ%-2) గరిగంటి సదయ్య %ం/శీ% లక్ష్మీ నరసయ్య, 40%ఎతీం%, మచ్చుపేట్, ముత్తారం మండలం, పెద్దపల్లి జిల్లా .%ూ%-3) రాగం సత్తయ్య %ం/శీ% రాజయ్య, 55%ఎతీం%, పద్మావతి కాలనీ గద్దె రాగాడి తిమ్మాపూర్ మంచిర్యాల్ .%ూ%-4) భాసినేని సత్యనారాయణ %ం/శీ% భీమ్ రావు, ముత్యాల రామగిరి మండలం పెద్దపల్లి జిల్లా%ూ%-5) కుమ్మరి కుంట లింగమూర్తి %ం/శీ% ఒదయ్య, విఠల్ నగర్, గోదావరిఖని.లిపరారీలో ఉన్న నిందితుల వివరాలులి%ూ%-6) కొవ్వూరి శ్రీను, బేగంపేట %ఄ%- రోడ్డు రామగిరి మండపెద్దపల్లి జిల్లా%ూ%-7)బొల్లంపల్లి రాజు గౌడ్,బేగంపేట %ఄ%- రోడ్డు రామగిరి మండలం, పెద్దపల్లి జిల్లా%ూ%-8) గోడిసేలా సతీష్, 8 ఇంక్లైన్ కాలనీ

## అటల్ బిహారీ వాజ్ పెయి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బిజెపి నాయకులు



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్ట్ 16/అక్షరం న్యూస్:

భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అటల్ బిహారీ వాజ్ పేయ్ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆద్వర్యంలో వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయ్ దేశ రాజకీయాల్లో అజాత శత్రువు గా పేరు తెచ్చుకున్న మహా నాయకుడిని, తాను కవి, వక్త గా తన వ్యాసాలతో ఉపన్యాసాలతో అధికార, విపక్షాల నేతలను కూడా మంత్రముగ్ధులను చేసేవారని, 1996లో మొదటిసారిగా ప్రధానమంత్రి మంత్రిగా కేవలం 13 రోజులు మాత్రమే ఉన్నారని, ఆ తర్వాత 1998లో సంకీర్ణ ప్రభుత్వంలో ఏర్పడిన సంక్షోభంలో ఒక ఓటుతో ప్రభుత్వం పడిపోయిన కూడా ఏ ఎంపీలను అధికార కాంక్ష తో కొనుగోలు చేయకుండా మళ్ళీ ఎన్నికలకు వెళ్ళారని అలాంటి నేతలు చాలా అరుదుగా ఉంటారని కొనియాడారు, ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, మురికి మహేష్, కాసర్ల రాములు, సందా మహేందర్, సిరియాల విజయ్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



కరీంనగర్/హుజురాబాద్/ఆగష్టు 16/ అక్షరం న్యూస్:-

హుజురాబాద్ పట్టణంలోని పాతవాడకు చెందిన పంజాల కృష్ణ తండ్రి పేరు శ్రీనివాస్ 34 సంవత్సరాలు అను అతడు గత మూడు సంవత్సరాల క్రితం హుజురాబాద్ పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన వనం హరీష్ తండ్రి పేరు సాంబయ్య అను అతనికి 25 లక్షల రూపాయలు తన స్నేహితుల దగ్గర తన దగ్గర డబ్బులు కలుపుకొని ఇవ్వగా అట్టి డబ్బులను పంజాల కృష్ణ అడగగా వనం హరీష్ పంజాల కృష్ణతో గొడవపడి దుర్భాషలాడగా మనస్థాపం చెందిన పంజాల కృష్ణ హుజురాబాద్ హై స్కూల్ గ్రౌండ్ లో 03.08.2025 రోజున రాత్రి 9:30 గంటలకు గడ్డి మందు తాగగా అతని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి, ప్రథమ చికిత్స చేసి అక్కడి నుంచి ప్రైట్వ్వేటు హాస్పిటల్ జమ్మికుంట కు అక్కడి నుంచి , ప్రైట్వ్వేటు హాస్పిటల్ హనుమకొండ కు అక్కడినుండి నిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం రోజున చికిత్స పొందుతూ రాత్రి చనిపోయినాడని పంజాల కృష్ణ భార్య పంజాల తిరుమల ఫిర్యాదు చేయగా వనం హరీష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హుజురాబాద్ పట్టణ సీఐ టి.కరుణాకర్ తెలిపారు.

## గోజెగావ్ వాగు ప్రవాహాన్ని పర్శిలించిన సర్పంచ్ సంతోష్ పటేల్



మద్నూర్ మండలం గోజెగావ్ గ్రామ వాగు నీటి ప్రవాహాన్ని దెగ్లూర్ తాలూకా ఎస్గి గ్రామ సర్పంచ్ సంతోష్ పటేల్ వాగు ప్రవాహాన్ని పర్షిలించడం జరిగింది. శనివారం రోజున వాగులో ప్రవహిస్తున్న నీటి ప్రవాహాన్ని లెండి ఉధృతాన్ని పర్శిలించారు. గోజెగావ్ గ్రామ పంచాయతీ సెక్రటరీ హరీష్, గ్రామస్థులు వాగును పర్శిలించారు. వాగు ప్రవాహం అధికం కావడం తో బ్రిడ్జి పై నుండి నీటి ప్రవాహం ఉంటే గ్రామస్థులు వాగును దాటారాదని తెలిపారు. లెండి వాగు నిండి ప్రవహిస్తే గోజెగావ్ గ్రామస్థులు మద్నూర్ కు రాకపోకలు పూర్తి స్థాయిగా బందు కావడం జరుగుతుంది. అత్యవసరం ఉంటే గోజెగావ్ గ్రామస్థులు పక్కకు ఉన్నటువంటి దెగ్లూరు తాలూకా లోని గ్రామాలు హిప్పరగా, ఖానాపూర్, దెగ్లూర్ గుండా మద్నూర్ కు చుట్టూ ముట్టి సుమారు 20 కిలోమీటర్లు తిరిగి రావడం జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం గ్రామాన్ని దృష్టి పెట్టుకొని గోజెగావ్ వాగును వంతెన పెద్దగా కట్టి గ్రామస్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ మార్గం గుండా బోధన్ కు వెళ్ళడానికి దగ్గర మార్గం కావడం తో జుక్కల్ నియోజక వర్గం ప్రజలు బోధన్, నిజామాబాద్ గోజెగావ్ గ్రామం నుండి వెళ్లడం జరుగుతుందని తెలిపారు.

## భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి

### కిన్నరసానికి భారీగా వరదనీరు చేరిక

భద్రాచలం,ఆగస్ట్16 అక్షరం న్యూస్:-

గోదావరి పరివాహకంలో కురుస్తున్న వర్షాలతో భద్రాచలం(ఇరశసశ-రశశెప) వద్ద గోదావరి నీటిమట్టం క్రమేపీ పెరుగుతోంది. నీటిమట్టం శుక్రవారం ఉదయం 6 గంటలకు 23.6 అడుగులకు చేరింది. 12 గంటలకు 25.4, 4గంటలకు 26.3అడుగులకు చేరగా.. రాత్రికి 28 అడుగుల వరకు చేరే అవకాశం ఉన్నట్టు- అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా భద్రాచలం గోదావరి స్నానఘట్టాలపై నుంచి నీరు ప్రవహిస్తోంది. భక్తులు, పర్యాటకులకు తెలిసేందుకు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు- చేశారు. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరదనీరు చేరుతోంది. 404.70 అడుగులకు నీటి మట్టం పెరిగింది. మహబూబాబాద్ జిల్లాలోని పాకాల కొత్తగూడం నుంచి గుండాల, ఇల్లెందు, టేకులపల్లి, కొత్తగూడెం అటవీ ప్రాంతాల నుంచి జలాశయానికి 1,700 క్యూసెక్కుల చొప్పున నీరు చేరడంతో డ్యాం అధికారులు అప్రమత్తమయ్యారు. డ్యాం సామర్థం 407 అడుగులు కాగా 404.70 అడుగులకు నీరు చేరడంతో లోతట్టు- ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. జలాశయం దిగువ ప్రాంతం లో ఉన్న లోతట్టు- గ్రామాల ప్రజలు వాగులు దాటొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

## భారీ వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

### సహాయక బృందాలతో సిద్ధంగా ఉండాలన్న సిఎం

హైదరాబాద్,ఆగస్ట్16అక్షరం న్యూస్:-

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించాలని చెప్పారు. భారీవర్షాల సూచన నేపథ్యంలో ఉన్నతాధికారులతో సీఎం మాట్లాడారు. వాగులు పొంగే ప్రమాదమున్న జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు- ప్రాంతాల్లోని కుటు-ంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని చెప్పారు. జలాశయాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు.

# రక్తి కట్టని నేతల రాజకీయ డ్రామాలు !

హైదరాబాద్,ఆగస్ట్16అక్షరం న్యూస్:-)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడివడ్డాక లెక్కలు తీస్తే రెండు రాష్ట్రాల్లోనూ అప్పులు విపరీతంగా పెరిగాయి. ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటున్నారే తప్ప..సమస్య గురించి మాట్లాడడం లేదు. అప్పులు తీర్చే విధమేమిటో చెప్పడం లేదు వేలకోట్లు వడ్డీలకు చెల్లిస్తున్నారు తప్ప, దుబారా అరికట్టే ప్రయత్నం చేయడం లేదు. దుబారా నేతల జీతాలు, విమానాలు, హెలికాప్టరల్ ఖర్చు కింద ఉంది. అలాగే ఉచిత పథకాల కిందా పద్దు ఉంది. ఇవన్నీ అరికట్టకుండా ఐదేళ్లు పాలించినా అప్పులుపెరుగుతాయే తప్ప తగ్గవని గుర్తించాలి. ప్రజలు కూడా ఉచితాలకు అలవాటు పడితే మనమీదే భారం పడుతుందని గమనించాలి. ఇకపోతే ఎపిలో చంద్రబాబు అమరావతి, పి-4 అంటూ పరుగులు తీస్తున్నారు. అమరావతిలో ఉన్న భూమి చాలదన్నట్లు మరో 45 వేల ఎకరాలకు టెండర్ పెట్టారు. జగన్‌ను విమర్శిస్తూ...మరిన్ని అప్పులు చేసేస్తున్నారు. వడ్డీల భారం ప్రజలకు తప్పడం లేదు. గమ్మత్తు ఏంటంటే రెండు రాష్ట్రాల్లో కూడా ఇదే పద్ధతి కొనసాగుతోంది. అప్పులు తేవడం, వడ్డీలు కట్టడం ఇదే పాలనగా సాగుతోంది. సకాలంలో జీతాలు చెల్లించడం కూడా ఘనకార్యంగా చెప్పుకుంటున్నారు. మరోవైపు రాజకీయంగా ఎదురుదాడితో నిరంతరం విమర్శలకు పదను పెడుతున్నారు. ఎపిలో జగన్‌ను విమర్శించడంతోనే టిడిపి నేతల కాలం గడిచిపోతోంది. పెన్షన్లు పెంచాం, స్త్రీశక్తి పథకం అమలు చేశాం, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసాం అన్న నినాదం మార్మోగుతోంది. పులివెందుల విజయంతో బ్రహ్మాండం ద్దలు అయినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తమపై కేసులు పెడతామని బెదిరించారని సింగపూర్ ప్రభుత్వ నేతలు తన పర్యటన సందర్భంలో చెప్పినట్లు చంద్రబాబు నాయుడు మంత్రివర్గ సమావేశంలో వివరించారని సమాచారం. జగన్‌ను రాజకీయంగా అణగదొక్కితేనే టిడిపి నిలుస్తుంది. అందుకే పులివెందులలో నానా డ్రామాలు ఆడారు. జగన్ అధికారంలో ఉండగా అంతకుమించి అన్నట్లుగా వ్యవహరించారు. ఇప్పుడు టిడిపికి సమయం వచ్చింది. ఈ క్రమంలో సింగపూర్ పర్యటన తరవాత తాను వారిని బాబు దువ్వి, క్షమాపణలు కూడా చెప్పాననన్న రీతిలో చంద్రబాబు వివరణ ఇచ్చుకున్నారు. వారు మళ్లీ అమరావతికి రావడానికి విముఖంగా వున్నారని, ఆఖరుకు పెట్టుబడిదారుల సమావేశానికి రావడానికి కూడా బలవంతంగా ఒప్పించానని కూడా చంద్రబాబు చెప్పుకొచ్చారు. అయితే జగన్‌పై తాము కేసులు పెడతామని చెప్పినట్టు- ఆయన సింగపూర్‌లో వుండగానే టిడిపి అధికారిక ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇంతకూ ఎవరి మీద ఎవరు కేసులు పెడతామన్నారనేది త్వరలో తేలనుంది. అయితే జగన్ వర్సెస్ కూటమి అన్నట్లుగా ఎపి రాజకీయాలు సాగుతున్నాయి. చెల్లి షర్మిల కూడా సమయం చిక్కినప్పుడల్లా అన్న జగన్‌పై చిర్రున లేస్తున్నారు. మొత్తంగా జగన్‌కుకాలం కలసి రావడం లేదు. ఇదిలావుంటే ఇక తెలంగాణలో బిసి రిజర్వేషన్ల రాజకీయం నడుస్తోంది. స్థానిక ఎన్నికలు ముగిసే వరకు ఇదే నడుస్తుంది. తెలంగాణ రాజకీయాల్లో ఒక విచిత్రం ఏమంటే కీలకమైన మూడు పార్టీలూ మిగిలిన రెండు పార్టీలూ కుమ్మక్కు అయ్యాయని పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. బిసి బిల్లు గట్టెక్కక పోవడానికి బిఆర్‌ఎస్, బిజెపిలు కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ కుమ్మక్కయ్యిందని బిజెపి ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్క య్యిందని బిఆర్‌ఎస్ ఆరోపిస్తోంది. మొత్తంగా తమాషా రాజకీయాలు నడిపిస్తున్నారు. బిజెపి, బిఆర్‌ఎస్ ఒకటేనని కాంగ్రెస్ అంటుంటే...కాంగ్రెస్ బిజెపితో కుమ్మక్కయిందని బిఆర్‌ఎస్ తిట్టిపోస్తుంటుంది. నేనేం తక్కువ అన్నట్టు కాంగ్రెస్, బిఆర్‌ఎస్ 'మ్యాచ్ ఫిక్సింగ్' అంటుంటుంది బిజెపి. మొత్తంగా రాజకీయంగా మైలేజీ కోసం మూడు రాజకీయ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. బిసి రిజర్వేషన్ లెక్కలు తేలేలా లేవు. స్థానిక ఎన్నికలకు కేవలం పార్టీపరంగా రిజర్వేషన్లను అమలు చేసుకోక తప్పదు. ఇదిలావుంటే పానకంలో పుడకలా తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేవంత్‌పై బాహాటంగా తిరుగుబాటు ప్రకటించారు. మునుగోడే ముఖ్యం అంటూనే తన మంత్రి పదవి కోరికనుపదేపదే వల్లె వేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని మాట తప్పారని ఆరోపిస్తున్నారు. వచ్చే పదేళు నేనే ముఖ్యమంత్రిగా వుంటానని రేవంత్ చెప్పడంలో రాజకీయంగా దాడి ప్రారంభంచారు. రాజగోపాల్ గతంలో బిజెపిలో చేరి, మునుగోడులో చతికిల పడి, మళ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్‌లో రాడానికి మంత్రి పదవిని డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. ఇప్పుడు మంత్రి పదవి లేకుంటే ఆయన రాజకీయ మనుగడ కష్టంగా మారనుందన్న రీతిలో మాట్లాడుతున్నారు. అయితే మంత్రి పదవి అన్నది రాహుల్ పెట్టే భిక్ష. ఆయన ఒకే చేస్తేనే ఇక్కడ పదవి వస్తుంది. ఇది జగమెరిగిన సత్యం. రాజగోపాల్ ఏదయినా రాహుల్‌తో తేల్చుకోవాలి. కాకా పట్టాల్సింది అక్కడే. ఇక తెలంగాణ రాజకీయాల్లో మరో తమాషా ఏమంటే బిజెపిలో కేంద్రమంత్రులు బండి సంజరు, కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌లు మూడు శిబిరాలైతే బిఆర్‌ఎస్‌లో కెసిఆర్ గాక కెటిఆర్, కవిత, హరీశ్‌ల మధ్య ప్రత్యక్ష పోటీనే నడుస్తున్నది. తమ పార్టీని బిజెపిలో కలిపేందుకు కొన్ని దయ్యాలు పని చేస్తున్నాయని కవిత అంటుంటే, ఆమె వెనక అదృశ్య శక్తులు చేరి ఇలా మాట్లాడిస్తున్నాయని విధేయ నేతల ఆరోపణ. కాంగ్రెస్‌లో సరే ఎలాగూ వేర్వేరు నేతలు పోటీ పడుతూనే వుంటారు. ఈ రాజకీయ మాయాజాలంలో ఎవరు ఏమిటో ప్రజలకు బాగా తెలుసు. వారు దగ్గరనుంచి అన్నీ గమనిస్తున్నారని ఆయా పార్టీల నేతలు గుర్తించాలి. తమ డ్రామాలను ప్రజలు గుర్తిస్తున్నాని కూడా గమనించాలి. ఇలాగే రాజకీయ డ్రామాలు ఆడితే ఏదో ఒకరోజు ఓప్పుడో ఒకప్పుడు వారు తమ అక్కసు వెళ్లగక్కగ తప్పదు.

# సరోగసి పేరుతో శిశు విక్రయాలు

**పేద మహిళలకు డబ్బులు ఆశ చూపి పిల్లల సేకరణ**

**డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో పోలీసులు వెల్లడి**



హైదరాబాద్,ఆగస్ట్16 అక్షరం న్యూస్:-

దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్లు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో నిందితురాలు డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో కీలక అంశాలు నమోదు చేశారు. నమ్రత నేరాన్ని అంగీకరించినట్లు- పోలీసులు పేర్కొన్నారు. నేరాంగీకార పత్రంలోని వివరాల ప్రకారం.. విజయవాడ, సికింద్రాబాద్, విశాఖలో ఫెర్టిలిటీ- సెంటర్లు నడిపారు. సరోగసి పేరుతో నమ్రత రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు వసూలు చేశారు. ఏజెంట్లను నియమించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు డబ్బులు ఆశచూపి శిశువు విక్రయానికి ఒప్పందం చేసుకున్నారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఆ పిల్లలను సరోగసి ద్వారా పుట్టిన వారిగా నమ్మించారు. పై విషయాలతో పాటు.. పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్లు- నమ్రత ఒప్పుకొన్నారు

ఆ కన్ఫెషన్ రిపోర్టు ప్రకారం డాక్టర్ నమ్రత ఏం చెప్పిందంటే.. '1998లో మొదటిసారి విజయవాడలో ఫెర్టిలిటీ- సెంటర్‌ను స్థాపించారు. 2007లో సికింద్రాబాద్లో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించాను. ఆ తర్వాత వైజాగ్‌లోనూ మరో ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించాను. తన రెండవ కుమారుడు జయంతికృష్ణ న్యాయవాదిగా ఉంటూ సహకరించేవాడు. సరోగసి పేరుతో ఒక్కో జంట దగ్గర 20 నుండి 30 లక్షల వరకు వసూలు చేశారు. ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేసేవారు. అబార్షన్ కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణీలను గుర్తించి వారికి డబ్బులు ఆశ చూపారు. ప్రసవం తర్వాత వారి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఎంతోమంది పిల్లలు లేని దంపతులకు సరోగసి ద్వారా పుట్టిన పిల్లలుగా నమ్మించారు. మొదట మహారాణిపేట పోలీస్ స్టేషన్లో నమ్రత మీద కేసు నమోదు అయింది. ఆ తరువాత వైజాగ్ టూ టౌన్ , గోపాలపురం పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు.. గుంటూరు కొత్తపేటలో మరో కేసు నమోదైంది. 2020లో మహారాణిపేటలో నమోదైన కేసులో రిమాండ్‌కు వెళ్లి వచ్చారు. పిల్లల్ని కొనుగోలు చేయడంలో సంజయ్‌తో పాటు సంతోషి కీలకంగా వ్యవహరించారు. సికింద్రాబాద్ సెంటర్లో సూపర్వైజర్ కం ఫార్మసిస్ట్‌గా కృష్ణ.. రిసెప్షనిస్ట్‌గా పద్మ.. - టెలికాలర్‌గా అర్చన, మేరీ, సోనా..నర్సుగా సురేఖ.. ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభాకర్ ఉన్నారు. వైజాగ్ సెంటర్లో మేనేజర్‌గా కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్‌గా రమ్య ఉన్నారు. విజయవాడలో డాక్టర్ మధులత, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ కరుణ కీలకంగా వ్యవహరించారు. అనస్తీషియా డాక్టర్‌గా గాంధీ హాస్పిటల్‌కి చెందిన సదానందం కీలకంగా ఉన్నారు. డబ్బు మొత్తాన్ని వివిధ బ్యాంకులకు బదిలీ చేసేవారు. సరోగసి కేస్ షీట్లు- మొత్తాన్ని ఎవరు ముట్టుకోకుండా భద్రంగా దాచేవారు. కన్సల్టెన్సీ రూమ్‌లో ప్రత్యేక బాక్సులో వీటిని భద్రపరిచారు. గోపాలపురంలో ఫిర్యాదు చేసిన రాజస్థాన్ దంపతుల కేస్‌లో సరోగసి ద్వారా బిడ్డను ఇస్తానని హామీఇ÷-చారు. అక్కడే తేడా కొట్టడంతో డొంకంతా కదిలింది.

# యువతకు వల వేసిన బీహార్ సిఎం

**కోటి ఉద్యోగాల ఆశ చూపెడుతూ ప్రకటన**

**మరోమారు అధికారమే లక్ష్యంగా కొత్త ఎత్తుగడ**

పాట్నా,ఆగస్ట్16( బీహార్‌లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతు న్నాయి. ఈసారి కూడా తానే ముఖ్యమంత్రి అవ్వాలని, తమ పార్టీనే మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేయాలని నితీష్‌కుమార్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే కొన్ని కీలక హామీను ఆయన ప్రకటించారు. తాజాగా ఆయన శనివారం బీహార్‌లోని కోటి మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. ఆ రాష్ట్రంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, యువత భవిష్యత్తు భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని నిర్ణయించినట్లు- నితీష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆయన 2020లో ఇచ్చిన ఏడు హామీల్లో.. యువతకు ఉపాధి కల్పించడం కూడా ఉంది. గతంలో 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు అందిస్తామని ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం నెరవేర్చిందని నితీష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'మేము మరోసారి అధికారంలోకి వస్తే.. కోటి మందికి ఉద్యోగాలు, ఉపాధిని కల్పించాలని లక్ష్యంగా పెట్టు-కున్నాం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కు, స్వయం ఉపాధి పొందేవారికి ప్రభుత్వం వివిధ సౌకర్యాలను అందించడం ద్వారా ప్రోత్సహిస్తుంది. అలాగే కొత్తగా పరిశ్రమలు స్థాపించడానికి, ప్రైవేట్ రంగాలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని అందివ్వడం జరుగుతుంది. ప్రత్యేకించి పరిశ్రమలను ప్రోత్సహించడానికి వాటికందించే మూలధన సబ్సిడీ, వడ్డీ సబ్సిడీ, జిఎస్‌టి కోసం అందించే ప్రోత్సాహక మొత్తాన్ని రెట్టింపు చేస్తాం. పరిశ్రమల స్థాపనకు అన్ని జిల్లాల్లో భూమిని అందిస్తాం. అలాగే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలకు భూమిని ఉచితంగా అందిస్తాం అని నితీష్ కుమార్ తెలిపారు. బీహార్ యువత ఎంతో నైపుణ్యం కలిగినవారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం.. వారి భవిష్యత్తు భద్రత కోసం చర్యలు తీసుకోవడం అవసరం అని నితీష్ కుమార్ పేర్కొన్నారు.

# పూజా హెగ్డేను వెంటాడుతున్న బ్యాడ్‌లక్



ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలిగిన పూజా హెగ్డే, ప్రస్తుతం సరైన హిట్ కోసం కష్టాలు పడుతున్నారు. 'అల వైకుంఠపురములో' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆమె నటించిన చాలా సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. దీంతో ఆమెకు బ్యాడ్ లక్ వెంటాడుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి.అల వైకుంఠపురములో' తర్వాత పూజా నటించిన సినిమాలు వరుసగా నిరాశ పరిచాయి. అఖిల్‌తో చేసిన 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్', ప్రభాస్‌తో చేసిన 'రాధే శ్యామ్', విజయ్‌తో చేసిన 'బీస్ట్', రామ్ చరణ్‌తో చేసిన 'ఆచార్య' సినిమాలు బాక్సాఫీస్ వద్ద చతికిలపడ్డాయి. తెలుగులోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఆమెకు కలిసి రాలేదు. 'సర్కస్' , దేవా, 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' చిత్రాలు కూడా విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రతికూల స్పందన పొందాయి. అంతేకాకుండా, తమిళ నటుడు సూర్యతో చేసిన 'రెట్రో' కూడా నిరాశనే మిగిల్చింది. తాజాగా, ఆమె స్పెషల్ సాంగ్ చేసిన 'కూలీ' చిత్రం కూడా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాలో 'మోనికా' పాటలో ఆమె డ్యాన్స్ అందరినీ మెప్పించినప్పటికీ, సినిమాలో ఆ పాట ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడంతో ప్రేక్షకులు నిరాశపడ్డారు. దీనిపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ కూడా జరిగింది. ఈ వరుస పరాజయాలు పూజా హెగ్డే కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తిరిగి ఫామ్‌లోకి రావడానికి ఆమెకు ఒక పెద్ద హిట్ ఎంత అవసరమో ఈ పరాజయాలు స్పష్టం చేస్తున్నాయి. ఆమె చేతిలో విజయ్ జన నాయగన్ సినిమా ఒక్కటే ఉంది. మరి భవిష్యత్తులో ఆమె లక్ ఎలా ఉంటుందో చూడాలి.



## రామయాణంలో నాది హనుమత్ పాత్ర

**చాలి చిలిపిగా, అల్లరిగా ఉంటుందన్న సన్నీ డియోల్**



బాలీవుడ్ నుంచి మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో ఒకటి 'రామాయణ' దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రం 45కి పైగా భాషల్లో విడుదల కాబోతుంది. ఇక ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించబోతుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటిస్తుంది. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే తదితరులు నటించబోతున్నారు. అయితే ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు నటుడు సన్నీడియోల్. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్ర పోషిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ రోల్ చాలా సరదాగా అల్లరిగా ఉండడంతో పాటు- ఉత్సహాంగా ఉంటుందని సన్నీ తెలిపాడు. నా పాత్రకు సంబంధించి త్వరలోనే షూటింగ్ ప్రారంభంకానుంది. ఇలాంటి పాత్రలు చాలా సవాలుతో కూడుకున్నవని అందులో పూర్తిగా లీనమై నటించాలని సన్నీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ అనుభూతిని పంచడానికి చిత్రబృందం నిరంతరం శ్రమిస్తోందని ఆయన తెలిపారు. హాలీవుడ్ సినిమాల స్థాయికి ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను రూపొందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రామాయణం లాంటి మహాకావ్యాన్ని ఎన్నిసార్లు తెరకెక్కించినా కొత్తగానే ఉంటుందని, ఈ సినిమాతో ప్రపంచమంతా రామాయణం గొప్పతనాన్ని మరోసారి తెలుసుకుంటుందని సన్నీ డియోల్ ధీమా వ్యక్తం చేశారు.

## బెంగాల్ ఫైల్స్ ట్రైలర్ విడుదల




ది కశ్మీర్ ఫైల్స్', 'ది తాష్కెంట్ ఫైల్స్' వంటి వివాదాస్పద చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ది బెంగాల్ ఫైల్స్. ఈ సినిమాను అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది. అభిషేక్ అగర్వాల్, పల్లవి జోషి సహనిర్మాతలుగా వ్యవహరించిన ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, గోవింద్ నామ్‌దేవ్ వంటి ప్రముఖ నటు-లు కీలక పాత్రల్లో నటించారు.

# క్రీడోదయం

## శాంసన్‌ను ట్రేడింగ్‌లో తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్న కేకేఆర్



2026 ఐపీఎల్ ట్రేడింగ్ హీట్ ఇప్పట్నుంచే మొదలైనట్లు కనిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్ స్టార్ ప్లేయర్ సంజు శాంసన్ ఆ ఫ్రాంచైజీని విడిచిపెట్టేందుకు రెడీ అయ్యాడంటూ కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అతడిని చెన్నై సూపర్ కింగ్స్? జట్టు ట్రేడ్ చేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈ రేస్?లోకి మరో ఫ్రాంచైజీ వచ్చింది.కోల్?కతా నైట్?రైడర్స్ జట్టు శాంసన్?ను ట్రేడింగ్?లో తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. 2024లో జట్టును ఛాంపియన్?గా నిలబెట్టిన శ్రేయస్ అయ్యర్?ను కేకేఆర్ గతేడాది వదులుకుంది. దీంతో 2025 ఎడిషన్?లో ఆజింక్యా రహానే కెప్టెన్సీలో కోల్?కతా బరిలోకి దిగింది. కానీ, ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. అందుకే కేకేఆర్ ఫ్రాంచైజీ కెప్టెన్ కోసం చూస్తోంది. ఈ క్రమంలోనే శాంసన్?ను తీసుకుంటే కెప్టెన్ సమస్య తీరిపోతుందని భావిస్తోంది. అందుకే రాజస్థాన్?కు కోల్?కతా భారీ ఆఫర్ కూడా ఇచ్చిందని సమాచారం. శాంసన్ ఒక్కడిని ఇస్తే, అతడికి బదులుగా తమ జట్టులో నుంచి ఇద్దరు ప్లేయర్లను ఇచ్చేందుకు కేకేఆర్ ఓకే చెప్పిందని తెలుస్తోంది.2024 మెగావేలానికి ముందు రాజస్థాన్ శాంసన్?ను రూ.18 కోట్లకు అట్టిపెట్టుకుంది. ఇప్పుడు అతడిని ట్రేడింగ్‌లో వదులుకోవాలనుకుంటే, అంత మొత్తానికి సరిపడేంత ఆటగాళ్లనే తీసుకోవాలి. ఈ నేపథ్యంలో శాంసన్?ను ఇచ్చేసి, చెన్నై నుంచి రవీంద్ర జడేజా లేదా శివమ్ దూబెను తీసుకుంటామని అడిగిందట. కానీ సీఎస్కే మేనేజ్?మెంట్ దానికి నో చెప్పిందట.ఇక ఇప్పుడు కేకేఆర్ ఆఫర్? మాత్రం రాజస్థాన్‌కు కలిసొచ్చేలా ఉంది. తమకు ఇద్దరు ఆటగాళ్లతోపాటు ఇంకా క్యాష్ కూడా వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే కోల్?కతా రఘువంశీ, రమణ్‌దీప్ సింగ్?ను వదులుకోవాలని అనుకుంటుందట. గత మెగావేలంలో రమణ్?దీప్?ను రూ.4 కోట్లకు, రఘువంశీని రూ.3 కోట్లుకు కొనుగోలు చేసింది. అంటే వీళ్ల విలువ రూ.7 కోట్లే. ఈ లెక్కన కేకేఆర్ ఆఫర్?కు రాజస్థాన్? ఓకే చెబితే, ఇద్దరు ప్లేయర్లతోపాటు రూ.11 కోట్ల క్యాష్ కూడా రిటర్న్ వస్తుంది.అలా శాంసన్?ను తీసుకొని అతడికే కేకేఆర్ కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే జట్టులో వికెట్ కీపర్ కొరత కూడా ఉంది. కాబట్టి అది కూడా సంజుకు కలిసొచ్చే అంశమే. అలాగే ఆర్ఆర్?కు ఫినిషర్ అవసరం ఉంది. అందుకే రమణ్‌దీప్ సింగ్ లేదా రఘువంశీని తీసుకొని బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉందనేది విశ్లేషకుల అంచనా. రమణ్‌దీప్ బ్యాటింగ్?తోపాటు బౌలింగ్ కూడా చేయడం ఎక్స్? ట్రా క్వాలిఫికేషన్. అందుకే రాజస్థాన్ ఈ ట్రేడింగ్?ను తెలివిగా వాడుకోవాలి ప్లాన్ చేస్తుందట!చెన్నై సూపర్ కింగ్స్? కూడా శాంసన్?ను తీసుకోవాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ జట్టులో రవిచంద్రన్ అశ్విన్? కూడా తనను వదిలేయాలని సీఎస్కేకు రిక్వెస్ట్ చేశాడట. ఈ క్రమంలోనే అశ్విన్?ను ఇచ్చి శాంసన్?ను చెన్నై తీసుకునే అవకాశాలు ఉన్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఏదేమైనా దీనిపై క్లారిటీ రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే!

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609